

# విభారే
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787


PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 11 నవంబరు 2021 సంపుటి : 03 సంచిక : 84 పేజీలు : 4 వెల : రూ 3-00

# వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్ పనులు వేగవంతం చేయాలి: సీఎం జగన్

### వైద్య ఆరోగ్య శాఖపై సీఎం జగన్ సమీక్ష



అమరావతి: వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్ పనులు వేగవంతం చేయాలని అధికారు లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖలో నాడు?నేడు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్, కంటివెలుగుతో పాటు ప్రాధాన్య కార్యక్రమాలపై తాడేపల్లిలోని తాన క్యాంప్ కార్యాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. హెల్త్ క్లినిక్స్ పనులకు సంబంధించి ఇప్పటికే ఇవ్వాల్సిన నిధులు ఇచ్చామని అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 10,011 వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణంఇప్పటికే 8585 చోట్ల పనులు మొదలయ్యాయన్న అధికారులుపీహెచ్‌సీల్లో నాడు ? నేడు కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతున్నాయన్న అధికారులుడిసెంబర్ నాటికి మరమ్మతు పనులు పూర్తవుతాయన్న అధికారులుఅవసరమైన చోట 146 కొత్త భవనాల నిర్మాణం మార్చి 2022 నాటికి పూర్తిచేస్తామన్న అధికారులువీటి నిర్మాణాలు కూడా మరింత వేగంగా పూర్తి చేయాలన్న సీఎంసీహెచ్‌సీల్లో, ఏరియా ఆస్పత్రుల్లో నాడు ? నేడు పనులు చురుగ్గా సాగుతున్నా యన్న అధికారులుఅత్యవసర పనులను ఇప్పటికే పూర్తిచేశామన్న అధికారులు మిగిలిన పనులుకూడా వేగంగా ముందు కు తీసుకెళ్లాలన్న సీఎం16 కొత్త మెడికల్‌కాలేజీల్లో పనుల ప్రగతినీ సమీక్షించిన సీఎంఇప్పటికే నాలుగు చోట్ల పనులు మొదలయ్యాయని, మిగిలిన చోట్ల నిర్మాణాలకు సన్నాహలను పూర్తిచేస్తు న్నామని తెలిపిన అధికారులుకర్నూలు జిల్లా నంద్యాల, విశాఖజిల్లా అనకాపల్లి మెడికల్ కాలేజీ స్థలాలపై కోర్టులో పిటిషన్లు దాఖలువీటిని త్వరగా పరిష్కరించేలా చూడాలని సీఎం ఆదేశాలుఇవికాకుండా 9 చోట్ల జరుగుతున్న సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రుల నిర్మాణ పనుల ప్రగతిపైనా సీఎం సమీక్షగణనీయంగా పెరిగిన వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలు:2019 జూన్‌కు ముందు ఆరోగ్య శ్రీ కింద ఉన్న వైద్య ప్రక్రియలు 10592019 జూన్ తర్వాత 2446 వైద్య ప్రక్రియలకు పెంపు2019 జూన్‌కు ముందు ఆరోగ్యశ్రీ కింద ఉన్న కవరేజీ ఆస్పత్రులు 919, తర్వాత 1717 ఆస్పత్రులకు పెంపు. కొత్తగా 3,18,746 మందికి ఆరోగ్యశ్రీ కింద లబ్ధి2019 జూన్‌కు ముందు ఆరోగ్య శ్రీద్వారా సగటున రోజుకు లబ్ధి 1570 మందికి జరిగితే.. ప్రస్తుతం 3300 మందికి లబ్ధి. బధిర, మూగ వారికి పూర్తి ఖర్చులతో శస్త్రచికిత్సలు.ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన రోజునే ఆరోగ్య ఆసరా కింద డబ్బు చెల్లింపు.ఇప్పటివరకూ 7,82,652 మందికి ఆరోగ్య ఆసరా కింద రూ. 439.4 కోట్లు చెల్లింపుశస్త్రచికిత్స చేయించుకున్నవారికి విశ్రాంతి సమయ ంలో ఆరోగ్య ఆసరా కింద రోజుకు రూ.225లు ఇస్తున్న ప్రభుత్వం.కాన్సర్ రోగులకూ పూర్తిస్థాయిలో ఉచితంగా ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందించాలన్న నిర్ణయం అమల్లోకి తెచ్చామని, దీన్ని పటిష్ట ంగా అమలు చేయాలన్న సీఎం.వైఎస్సార్ కంటి వెలుగుపైనా సీఎం సమీక్ష ఇంతకు ముందు ఎవరైనా పరీక్షలు చేయించు కోని వారికి పరీక్షలు చేయించాలన్న సీఎంకంటి సమస్యలు గుర్తించిన వారికి కళ్లజోడు ఇవ్వాలని, అవసరమైనవారికి శస్త్రచికిత్సలు చేయించాలన్న సీఎంకంటి వెలుగు కార్యక్ర˘మాన్ని పూర్తిచేయాలని సీఎం ఆదేశాలు దీనికోసం ఒక వారంరోజుల పాటు డ్రైవ్ నిర్వహించాలన్న సీఎంఇప్పటికే 66,17,613 మంది పిల్లలకు పరీక్షలు చేశామని, వారిలో 1,58,227 మంది కంటి అద్దాలు ఇచ్చామని తెలిపిన అధికా రులు60 ఏళ్ల పైబడ్డ వారికి 13,58,173 మందికి పరీక్షలు చేశామన్న అధికారులు ఇందులో 7,60,041 మందికి కంటి అద్దాలు ఇవ్వాల్సి ఉండగా 4,69,481 మందికి కంటి అద్దాలు ఇచ్చామన్న అధికారులు, మరో 1,00,223 మందికి శస్త్రచికిత్సలు చేయించామన్న అధికారులు. మరో 26,437 మందికి కాటరాక్ట్ సర్జరీలు చేయించాలన్న అధికారులుకోవిడ్ పరిస్థితులుకంటివెలుగు కార్యక్రమానికి అవాంతరాలు ఏర్పడ్డా యన్న అధికారులు .కంటి వెలుగు కార్యక్రమాన్ని విలేజ్ హెల్త్ క్లినిక్స్‌కు, 104కు అనుసంధానంచేసి.. నిరంతర ప్రక్రియగా కొనసాగించాలన్న సీఎం.హెల్త్ హబ్స్ ఏర్పాటుపైనా సీఎం సమీక్షవైద్యం కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే అందుబాటులో అత్యాధునిక వైద్యంజిల్లా కేంద్రాలు, కార్పొరేషన్లలో ఏర్పాటు కానున్న హెల్త్ హబ్స్‌మొత్తం 16 చోట్ల ఏర్పాటు కానున్న హెల్త్ హబ్స్‌ఇప్పటికే 13 చోట్ల స్థలాలు గుర్తింపుజిల్లాలో స్పెషాల్టీ సేవల అవసరం మేరకు ఏర్పాటు కానున్న హెల్త్ హబ్స్‌కోవిడ్ నియంత్రణ, నివారణ, వ్యాక్సినేషన్‌పై సీఎంకు వివరాలం దించిన అధికారులుమొత్తం పాజిటివ్ కేసులు 3366పాజిటివిటీ రేటు 0.7 శాతంపాజిటివిటీ రేటు 0 నుంచి 2 లోపు ఉన్న జిల్లాలు 12పాజిటివిటీ రేటు గణనీయంగా తగ్గిందన్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు.2 కంటే పాజిటివిటీ రేటు ఎక్కువగా ఉన్న జిల్లా 1 అందుబాటులో ఉన్న మొత్తం ఆక్సిజన్ కాన్సంట్రేటర్స్ 23,457అందుబాటులో ఉన్న ఆక్సిజన్ డీ?టైప్ సిలిండర్లు 27,311ఆక్సిజన్ జనరేషన్ (పీఎస్‌ఏ) ప్లాంట్లు మొత్తం 14015 డిసెంబరు నాటికి పీఎస్ఏ ప్లాంట్లు ఏర్పాటు పూర్తిచేస్తామన్న అధికారులువ్యాక్సినేషన్ సింగిల్ డోసు వ్యాక్సినేషన్ పూర్తయినవారు 1,17,71,458రెండు డోసుల వ్యాక్సినేషన్ పూర్తయినవారు 2,17,88,482మొత్తం వ్యాక్సినేషన్ చేయించుకున్నవారు 3,35,59,940మొత్తం వ్యాక్సినేషన్ కోసం ఉపయోగించిన డోసులు 5,53,48,422ఈ సమీక్షా సమావేశానికి ఉప ముఖ్యమంత్రి (వైద్య ఆరోగ్యశాఖ) ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్, సీఎస్ డాక్టర్ సమీర్ శర్మ, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి (కోవిడ్ మేనేజిమెంట్ అండ్ వ్యాక్సినేషన్) ఎం రవిచంద్ర, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, 104 కాల్ సెంటర్ ఇంఛార్జి ఎ బాబు, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి జిఎస్ నవీన్‌కుమార్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ అండ్ ఎండీ డి మురళీధర్‌రెడ్డి, ఏపీవీవీపీ కమిషనర్ డాక్టర్ వి వినోద్ కుమార్, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ జేవియన్ సుబ్రమణ్యం ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# 18 నుంచి అసెంబ్లీ



విజయవా, నవంబర్ 10, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 18వ తేదీ నుంచి నిర్వహించనున్నారు. ఇక అంతకు మించి ఆలస్యం చేయడానికి కూడా లేదు. అలా చేస్తే రాజ్యాంగ సంక్షోభం వస్తుంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆరు నెలల్లో ఒక సారి అసెంబ్లీ తప్పనిసరిగా సమావేశం కావాల్సి ఉంటుంది. ఏపీ ప్రభుత్వం ఇంత వరకూ వర్షా కాల సమావేశాలను నిర్వహించలేదు. ప్రతీ సారి అసెంబ్లీ సమావేశాలను తప్పనిసరి అన్నట్లుగానే నిర్వహిస్తోంది. గత మార్చిలో బడ్జెట్ పెట్టాల్సి ఉన్నప్పటికీ వాయిదా వేసుకున్నారు. చివరికి మే 20వ తేదీన ఒక్కటంటే ఒక్క రోజు మాత్రమే సభను నిర్వహించి బడ్జెట్ పెట్టుకుని ఆమోదించుకుని వాయిదా వేశారు. ఆ ఒక్క రోజు సమావేశానికి టీడీపీ హాజరు కాలేదు. నవంబర్ 20వ తేదీకి ఆరు నెలలుపూర్తయిపోతుంది. అంటే ఖచ్చితంగా 20వ తేదీ కంటే ముందే అసెంబ్లీని సమావేశపర్చాలి. అందుకే కాస్త సేఫ్ గా ఉంటుందని ఒక రోజు ముందుగా 18వ తేదీ నుంచి అసెంబ్లీని పెట్టాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. నాలుగైదు రోజులు నిర్వహించి వాయిదా వేయాలని ఆలోచిస్తున్నారు. ఈ మేరకు పదిహేడో తేదీన కేబినెట్ సమావేశం నిర్వహించి అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై నిర్ణయం తీసుకోనున్నారు. అసెంబ్లీ సమావేశాలు జరగడం.. చర్చల్లో ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్యంలో కీలకం. అయితే రాను రాను అసెంబ్లీ సమావేశాలు నిర్వహించడానికి అధికార పార్టీకి ఆసక్తి తగ్గిపోతోంది. ఒక వేళ నిర్వహించినా ప్రతిపక్షాన్ని కనిపించకుండా.. వినిపించకుండా చేస్తున్నారు.మరో వైపు ర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వచ్చే నెలకు ఖర్చులకు సర్దుబాటు చేయడానికి ఇప్పటి నుండి ప్రయత్నాలు ప్రారంభించారు. రెండు రోజుల నుండి ఢిల్లీలో మకాం వేసి అదనపు అప్పులకు పర్మిషన్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. డిసెంబర్ వరకూ ఆర్బీఐ వద్ద బాండ్ల వేలంద్వారా తీసుకోగలిగిన రుణం కేవలం రూ. 150 కోట్లు మాత్రమేఉంది. కానీ రెండు నెలలు గడవాలంటే మరో రూ. పదివేల కోట్ల అప్పు కావాలి. తాము అన్ని సంస్కరణలు అమలు చేస్తున్నామని అప్పు తీసుకునేందుకు పరిమితి పెంచాలని కోరుతూ బుగ్గన ఢిల్లీలో వాలిపోయారు. ఆయన వెంట ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రావత్ కూడా ఉన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ అధికారులతో అదే పనిగా చర్చలు జరుపుతున్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తోనూ సమావేశమయ్యారు. ఈ నెలలో ఇప్పటికే కొన్ని అప్పులు తిరిగి చెల్లించడానికి అవసరమైన నిధులు లేవు. ఈ నెలలో అప్పులు పుట్టకపోతే వచ్చే నెలలో జీతాలు, పెన్షన్లకు కూడా ఇబ్బంది ఏర్పడుతుంది. బ్యాంకుల నుంచి తీసుకునే విషయంలో కొన్ని ఆటంకాలు ఏర్పడ్డాయి. ఆర్బీఐ బాండ్ల ద్వారా నమ్మకంగా అప్పులు వస్తాయి. అందుకే అదనపు రుణం పర్మిషన్ కోసం బుగ్గన గతంలో చేసినట్లుగానే ప్రయత్నిస్తున్నారు. కేంద్రం ఏపీ ప్రభుత్వం పట్ల మొదటి నుంచి సానుకూలంగానే ఉంది. అప్పులపై ఎన్ని ఆరోపణలు వస్తున్నా.. పెద్దగా పట్టించుకోవడం లేదు. దీంతో అదనపు రుణం కోసం పర్మిషన్ ఇస్తారన్న నమ్మకంతోనే ఉన్నారు

# ఓడిపోతే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా.. సవాల్‌కు సిద్ధమా?: పలమనేరు ఎమ్మెల్యే



చిత్తూరు: కుప్పంలో అధికార పార్టీ అభ్యర్థులకు మంచి ప్రజాదరణ లభిస్తుంటే టీడీపీ కనీస ఆదరణకు నోచుకోలేకపోతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కుప్పం ప్రచారంలో వైఎస్సార్‌సీపీ దూసుకుపోతోంది. కుప్పం మున్సిపాల్టీని వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకోవడం ఖాయం. కుప్పంలో ఎవరినీ అరెస్ట్ చేయలేదు. ఓటమి భయంతనే టీడీపీ అవాస్తవాలు ప్రచారం చేస్తోంది. టీడీపీ అవాస్తవ ప్రచారాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు. కుప్పంలో 30 సంవత్సరాలుగా ఎవరు రౌడీయిజం చేస్తున్నారో అందరికీ తెలుసు. మున్సిపల్ కమిషనర్ మీద దాడి చేసిన ఘనత టీడీపీది. ఇప్పుడు చంద్రబాబు కల్లిబొల్లి కబుర్లు చెప్తున్నాడు. కుప్పంలో ప్రశాంత వాతావరణం ఉంది. స్వేచ్ఛగా వైఎస్సార్‌సీపీ, టీడీపీ ప్రచారం చేసుకుంటున్నాయి. ప్రజల తీర్పును గౌరవిస్తాం. ఎన్నికల ఫలితాలు వచ్చే 15వ తేదీ వరకు వేచి ఉండండి. ఇప్పటి నుంచే అనవసరమైన గొడవలు చేయకండి. కుప్పం ప్రజల తీర్పు వైఎస్సార్‌సీపీకే ఉంటుంది అని ఎంపీ మిథున్‌రెడ్డి అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోతే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా.. టీడీపీ ఓడిపోతే కుప్పం తిరుపతి గంగమ్మ ఆలయం వద్ద క్షమాపణ చెప్తావా అంటూ టీడీపీ మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డికి పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ సవాల్ విసిరారు. ఈ మేరకు ఆయన మాట్లాడు తూ.. దమ్ముంటే సవాల్ స్వీకరించు. ఈ రోజు సాయంత్రం వరకు ఎదురు చూస్తూ ఉంటా. సీఎం వైఎస్ జగన్, మంత్రి పెద్దిరెడ్డిలు మాకు శాంతియుతంగా ప్రచారం చేయమని చెప్పారు. టీడీపీ మాత్రం అరాచకాలకు పాల్పడుతోంది. ప్రజలే గుణపాఠం చెబుతారు అని ఎమ్మెల్యే వెంకటే గౌడ అన్నారు.

# హుజూరాబాద్ ఎమ్మెల్యేగా రాజేందర్

హైదరాబాద్, నవంబర్ 10, (న్యూస్ పల్స్)తెలంగాణలోని హుజూరాబాద్ ఉప ఎన్నికలో గెలుపొందిన ఈటల రాజేందర్ ఎమ్మెల్యేగా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ కార్యక్రమానికి మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డిలు హాజరయ్యారు. కాగా, మంత్రిగా ఉన్న ఈటలను పదవి నుంచి బర్తరఫ్ చేయడంతో ఎమ్మెల్యే పదవికి జూన్ 12వ తేదీన ఈటల రాజీనామా చేయడంతో హుజూరాబాద్ ఉ ప ఎన్నిక అనివార్య మైంది.అయితే అంతకు ముందు గన్ పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. తర్వాత ఏడో సారి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారానికి ముందు గన్‌పార్క్ వద్ద ఈటల మాట్లాడుతూ.. ఉ ద్యమకారులు కేసీఆర్‌ను వదిలీ బయటకు రావాలని పిలుపునిచ్చారు. ఎనిమిదేళ్ళుగా వరి ధాన్యం కొన్నది ఎవరో కేసీఆర్ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ధర్నా చౌక్ అవసరం ఏంటో కేసీఆర్‌కు తెలిసొచ్చిందని ఎద్దేవా చేశారు. ధర్నా చౌక్ వద్దన్న వాళ్ళే ధర్నా చౌక్ లో ఆందోళనలు చేస్తానంటున్నారు.



# విద్యార్థులపై పోలీసుల దాడి దారుణం: లోకేష్



అనంతపురం: విద్యార్థులపై పోలీసుల దాడి దారుణమని టీడీపీ నేత నారా లోకేష్ దుయ్యబట్టారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులను కొట్టి.. ఇప్పుడు కొట్టలేదని చెబుతున్నారని తప్పుబ్టారు. అసలు కాలేజీలోకి పోలీసులు ఎందుకు వెళ్లారో చెప్పాలని ప్రశ్నించారు. విద్యార్థులను ఈడ్చుకుంటూ తీసుకెళ్లారని తెలిపారు. ఎయిడెడ్ విద్యాసంస్థల భూములపై సీఎం జగన్ కన్నేశారని లోకేష్ ఆరోపించారు. ఎయిడెడ్ కాలేజీలను ప్రైవేట్ చేయాలని ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడకుండా జోవో విడుదల చేశారని విమర్శించారు. వారం రోజుల్లో జీవోను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. అన్ని ప్రభుత్వ పథకాలకు జగనన్న పేరు పెట్టారని తప్పుబట్టారు. జగనన్న కాదు.. జగనన్న దున్న అని పెట్టాలని నారా లోకేష్ అన్నారు.

## హిందూపురంలో ఉద్రికత్త

అనంతపురం అనంతపురం పట్టణంలో విద్యార్థులపై లాఠీచార్జి చేసిన సంఘటన నిరసిస్తూ జిల్లాలోని హిందూపురం పట్టణంలో బిజెపి చేపట్టిన నిరసన లో ఉ ద్రిక్తత చోటు చేసుకుంది. అంబేద్కర్ సర్కిల్ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సీఎం జగన్ మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ తగలబెట్టడానికి ప్రయత్నించగా పోలీసులు అప్రమత్తమై దిష్టిబొమ్మలు లాక్కెళ్లారు. తాసిల్దార్ కార్యాలయం వరకు బిజెపి నాయకులు ర్యాలీ సమయంలో ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ కాన్వాయ్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతోంది. బిజెపి నాయకులు కాన్వాయ్ ను అడ్డగించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తామేమీ తక్కువ అంటూ బిజెపికి వ్యతిరేకంగా వైసిపి నాయకులు నినాదాలు చేశారు.

# 'ధర్నాల పేరుతో చంద్రబాబు కొత్త డ్రామాలు'

### గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ

విజయవాడ: చంద్రబాబు మతిభ్రమించి మాట్లాడుతున్నారని గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మండిపడ్డారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ధర్నాల పేరుతో చంద్రబాబు కొత్త డ్రామాలు ఆడుతున్నారని నిప్పులు చెరిగారు. చంద్రబాబు కొంగ జపాలను నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు. బీజేపీ, టీడీపీ, జనసేన కలిసినా బద్వేల్‌లో డిపాజిట్ కూడా రాలేదని ఎమ్మెల్యే వంశీ ఎద్దేవా చేశారు."కేంద్రాన్ని నిలదీసే దమ్ము.. ధైర్యం చంద్రబాబుకు లేదు. రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లేందుకు చంద్రబాబు కుట్రలు చేస్తున్నారు. ధర్నాలు చేయాలంటూ చంద్రబాబు కొత్త నాటకానికి తెరలేపుతున్నారు. పెట్రోలు, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వమే పెంచింది. సెస్ పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారు. రాష్ట్రాలకు ఇవ్వాల్సిన వాటాను కూడా ఇవ్వడం లేదని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ దుయ్యబట్టారు.



# సంపాదకీయం

గురువారం 11 నవంబరు 2021

## పెట్రో ధరల వివాదానికి ఫుల్ స్టాప్ ఎప్పుడు


దేశవ్యాప్తంగా ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ ధరలపై వివాదం నడుస్తోంది. దీనికి ఆజ్యం పోసింది ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వం అనే చెప్పాలి. దేశంలో పెట్రోల్ ధరలు ఇటీవల కాలంలో భారీగా పెరిగాయి. 2019 మేలో లీటర్ పెట్రోల్ ధర రూ.76.89 ఉంటే ఇటీవల ఆ ధర రూ.116కి చేరింది. అంటే రెండేళ్లలోనే లీటర్ పెట్రోల్ ధర దాదాపుగా రూ.40 పెరిగింది. దీంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపైనా విమర్శలు పెరిగాయి. ఈ ప్రభావం ఇటీవల దేశవ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. పోటీ చేసిన సగానికి పైగా స్థానాల్లో బీజేపీ ఘోరంగా ఓటమి పాలైంది. దీంతో కేంద్రంలోని బీజేపీ సర్కారు దిద్దుబాటు చర్యలకు దిగింది. ఉప ఎన్నికల ఫలితాలు వచ్చిన మర్నాడే దీపావళి కానుక పేరుతో పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం తగ్గిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.10 ఎక్సైజ్ సుంకం తగ్గిస్తున్నట్లు తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వ్యాట్ తగ్గించాలని కేంద్రం సూచించింది. ఈ నేపథ్యంలో కొన్ని బీజేపీ పాలిత రాష్ట్రాలు వ్యాట్ తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. ముఖ్యంగా త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న పంజాబ్, ఉత్తరప్రదేశ్, గోవా సహా పలు రాష్ట్రాలలో లీటర్ పెట్రోల్ రేట్లు రూ.10 మేర తగ్గాయి. కానీ కొన్ని రాష్ట్రాలు మాత్రం నిధుల విషయంలో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వ్యాట్ తగ్గించడానికి ససేమిరా అంటున్నాయి.వాస్తవానికి గత రెండేళ్లలో క్రూడాయిల్ ధర తగ్గినా పెట్రోల్ ధరలు మన దేశంలో మాత్రం తగ్గలేదు. క్రూడాయిల్ ధరలు పడిపోయిన సందర్భంలోనూ కేంద్ర ప్రభుత్వం లీటర్ పెట్రోల్‌పై రూ.13, డీజిల్‌పై రూ.16 వంతున ఎక్సైజ్ సుంకం విధించింది. కేంద్రం వసూలు చేసే పన్నుల్లో 41 శాతం రాష్ట్రాలకు పంచాల్సి ఉంటుంది. కానీ మోదీ సర్కారు తెలివిగా పెట్రోలియం రంగంపై వచ్చే ఆదాయం డివిజబుల్ పూల్‌లోకి రాకుండా చర్యలు తీసుకుంది. సెస్‌లు, సర్‌ఛార్జీలు రూపంలో పన్నులు వసూలు చేస్తూ ఆ ఆదాయాన్ని రాష్ట్రాలకు పంచకుండా తనే వినియోగించుకునేలా ఎత్తులు వేసింది. దీంతో రాష్ట్రాలకు భారీ స్థాయిలో ఆదాయానికి గండి పడింది. అందుకే ఇప్పుడు కేంద్రం వ్యాట్ తగ్గించాలని చెప్పినా.. పలు రాష్ట్రాలు తమకు ఆదాయం పడిపోతుందనే ఉద్దేశంతో వ్యాట్ తగ్గించడానికి ఇష్టపడటం లేదు. 2014–15లో పెట్రోలియం రంగంలో పన్నుల ద్వారా కేంద్రానికి రూ.1.72 లక్షల కోట్లు వస్తే ప్రస్తుతం ఆ ఆదాయం రూ.3.35 లక్షల కోట్లకు చేరింది. ఇందులో రాష్ట్రాల వాటా రూ.19,475 కోట్లు మాత్రమే. మిగతా ఆదాయం అంతా కేంద్రం చేతుల్లోనే ఉంటోంది. అసలే కరోనా దెబ్బతో రాష్ట్రాల ఆదాయం గణనీయంగా పడిపోయింది. ఇప్పుడు పెట్రోల్ ద్వారా వచ్చే ఆదాయంలో కోత విధించుకోమంటే దానిని భరించేందుకు తాము సిద్ధంగా లేమంటూ రాష్ట్ర ప్రభుత్వాలు వాదిస్తున్నాయి. కరోనా ముందు నాటితో పోలిస్తే పెట్రోలియం ఉత్పత్తుల ద్వారా కేంద్రానికి 79 శాతం ఆదాయం పెరిగినట్లు కొన్ని అధికారిక గణాంకాల ద్వారా స్పష్టమవుతోంది. పెట్రోల్, డీజిల్ ధరల గురించి మాట్లాడే బీజేపీ నేతలు.. ముందుగా కేంద్రం పెంచిన ధరలపై స్పందించాలన్నారు. ఏడాది కాలంలోనే కేంద్రం పెట్రోల్ 40 రూపాయలు పెంచిందన్నారు. ఇటీవల దేశ వ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ చిత్తు చిత్తుగా ఓడిందని, ఆ భయంతోనే ప్రజలను మభ్యపెట్టేందుకు రూ. 5 లు తగ్గించిందన్నారు. కొండంత పెంచి.. గోరంత తగ్గించి తామేదో ఘనకార్యం చేసినట్లు బీజేపీ నేతలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని కొడాలి నాని విమర్శలు గుప్పించారు. బద్వేల్ ఉప ఎన్నికలో బీజేపీ ఘోర పరాజయ్యాన్ని చవిచూసినా మార్పు రాలేదని ఎద్దేవా చేశారు70 రూపాయల ధర ఉన్న పెట్రోల్‌ను 110కి ఎందుకు పెంచారని మంత్రి నాని ప్రశ్నించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధర తగ్గినా.. దేశంలో మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతున్నారని విమర్శలు గుప్పించారు. బీజేపీ నేతలు పేదల రక్తం పీలుస్తున్నారని నిప్పులు చెరిగారు. తిరుపతి, బద్వేల్ ఉప ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రాని బీజేపీ నేతలు.. ఇప్పుడు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు మంచి చేయడం చేతకాక.. కులాలు, మతాల పేరిట ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తలనొప్పిగా కుప్పం




తిరుపతి, నవంబర్ 10, (న్యూస్ పల్స్)కుప్పం మున్సిపల్ ఎన్నిక చంద్రబాబుకు తలనొప్పిగా మారింది. అక్కడ పరువు నిలబడాలంటే ఖచ్చితంగా గెలిచి తీరాల్సిందే. చంద్రబాబు ఎన్నికల నోటిఫికేషన్ ముందు చంద్రబాబు రెండు రోజుల పాటు కుప్పంలో పర్యటించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసి వచ్చారు. ఎన్నికల్లో ఎలాగైనా కుప్పం మున్సిపాలిటీని సొంతం చేసుకోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. దీనిపై ప్రతి రోజూ చంద్రబాబు స్థానిక నేతలతో చర్చించి వారికి డైరెక్షన్ ఇస్తున్నారు.మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుప్పంలోనే మకాం వేయడంతో చంద్రబాబు మరింత అప్రమత్తమయ్యారు. పార్టీ సీనియర్ నేతలు అమర్ నాథ్ రెడ్డి, పులివర్తి నాని వంటి నేతలను పంపారు. టీడీపీ గెలిచి తీరాల్సిందేనని చంద్రబాబు అక్కడి నేతలకు టార్గెట్ విధించారు. కుప్పం మున్సిపాలిటీని గెలుచుకునేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా ప్రచారాన్ని ముమ్మరం చేయడమే కాకుండా అవసరమైన నిధులను కూడా పార్టీ తరుపు నుంచి చంద్రబాబు స్థానిక నేతలకు సమకూర్చారు.నిధుల వ్యయంపై కూడా అమరావతి నుంచి వెళ్లిన కొందరు నేతలను పర్యవేక్షకులుగా కుప్పంలో నియమించారు. వారి నేతృత్వంలోనే నిధులను ఖర్చు చేయాల్సి ఉంది. అలాగే టీడీపీ అభ్యర్థులు అధికార పార్టీ వత్తిళ్లకు భయపడకుండా, వారికి లొంగిపోకుండా ప్రత్యేకంగా చంద్రబాబు నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిసింది. అభ్యర్థుల ప్రతి కదలికను పరిశీలిస్తూ అక్కడి నుంచి నివేదికలను నిత్యం చంద్రబాబు తెప్పించుకుంటున్నారు.అక్కడ సామాజికవర్గాలుగా నేతలను రంగంలోకి దించారు. వీరితో ఎప్పటికప్పుడు ఫోన్ లో మాట్లాడుతున్నారు. పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడును అక్కడ ప్రత్యేకంగా నియమించారు. ఎమ్మెల్సీ దొరబాబుతో పాటు నిమ్మల కూడా పార్టీ నేతలను సమన్వయం చేసుకుంటున్నారు. కుప్పం మున్సిపల్ ఎన్నిక చంద్రబాబును టెన్షన్ పెడుతుందనే చెప్పాలి. ఓటరు నాడి ఎలా ఉందో తెలుసుకునేందుకు ప్రత్యేకంగా సర్వేలు కూడా చేయిస్తున్నట్లు తెలుస్తోంది. హై వోల్టేజ్ వార్ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు కాక రేపుతోంది. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో వార్ పీక్‌కి చేరింది. బాబు కోటలో పాగా వేసేందుకు మంత్రి పెద్దిరెడ్డి ఏకంగా కుప్పంలోనే మకాం వేశారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో చావుదెబ్బ తిన్న తెలుగుదేశం పార్టీ.. కనీసం కుప్పం గెలిచి పరువు నిలుపుకోవాలని చంద్రబాబు చూస్తున్నారు. అటు అధికార పక్షానికీ, ఇటు ప్రతిపక్ష టీడీపీకి ప్రతిష్టాత్మకంగా మారడంతో కుప్పం పోరు హీట్ పుట్టిస్తోంది. అన్ని మున్సిపాలిటీలూ ఒక లెక్క–కుప్పం ఇంకో లెక్క. ఎందుకంటే, ఇది తెలుగుదేశం అధినేత సొంత నియోజకవర్గం. అంటే, చంద్రబాబుకి కంచుకోట. అందుకే, కుప్పం కోటను బద్దలు కొట్టాలని కంకణం కట్టుకుంది వైసీపీ. కుప్పంలో పాగా వేయడం ద్వారా చంద్రబాబు నైతిక స్థైర్యాన్నే దెబ్బతీయాలన్నది అధికార పార్టీ వ్యూహం. కుప్పంలో గెలవడం ద్వారా టీడీపీయే కాదు చంద్రబాబు కథ కూడా ముగిసిందనే సంకేతాలను పంపేందుకు వైసీపీ ప్రయత్నిస్తోంది. అధికార పార్టీ ఎత్తులతో చంద్రబాబే స్వయంగా రంగంలోకి దిగారు. సొంత కోటలో పట్టునిలుపుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అటు అధికారపక్షం, ఇటు ప్రతిపక్షం కుప్పంలో హోరాహోరీగా తలపడుతుండటంతో యుద్ధ వాతావరణం నెలకొంది. అసలు, నామినేషన్లు కూడా మొదలుకాక ముందు నుంచే రాజకీయాలు వేడి పుట్టించింది. నామినేషన్స్ విత్‌డ్రా వరకు కంటిన్యూ అయ్యింది. అక్రమంగా దౌర్జన్యంతో గెలవాలని వైసీపీ చూస్తోందన్నది టీడీపీ ఆరోపణ. స్టేట్ ఎలక్షన్ కమిషనర్ నుంచి ఆర్వో వరకు అందరూ అధికార పార్టీకి తొత్తులుగా మారారని అంటోంది. ఫోర్జరీ సంతకాలతో అక్రమ విత్‌డ్రాస్ చేయించి ఏకగ్రీవాలు చేస్తున్నారని టీడీపీ లీడర్స్ ఆరోపిస్తున్నారు. ఆర్వో ఆఫీస్ ముందు టీడీపీ ఆందోళనల తర్వాత కుప్పంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. సిట్యువేషన్ సీరియస్‌గా మారడంతో పెద్దఎత్తున బలగాలను మోహరించారు. స్థానికేతరులంతా కుప్పం వదిలి వెళ్లాలని పోలీసులు సూచించారు.ఇదిలావుంటే, కుప్పం.. మున్సిపాలిటీగా మారిన తర్వాత ఫస్ట్ టైమ్ ఎలక్షన్స్ జరుగుతుండటంతో హైవోల్టేజ్ వార్ జరుగుతోంది. కుప్పంలో మొత్తం 25 వార్డులు ఉండగా, అన్నింటినీ గెలుచుకుని క్లీన్‌స్వీప్ చేయాలన్న కసితో వైసీపీ ముందుకెళ్తోంది. మంత్రి పెద్దిరెడ్డితోపాటు వైసీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ టీడీపీకి ముచ్చెమటలు పట్టిస్తున్నారు. అటు, తెలుగుదేశం కూడా అధికార పార్టీకి ధీటుగా దూసుకుపోతోంది. అయితే, నామినేషన్లలోనే ఇంత రచ్చ జరిగితే, ఇక పోలింగ్ ముగిసేలోపు ఇంకెంత రగడ జరుగుతుందో మరి..

# చంద్రబాబు స్టైల్ మార్చారా...



గుంటూరు, నవంబర్ 10, (న్యూస్ పల్స్)ప్రతిపక్షంలోకి వచ్చాక చంద్రబాబు స్టైల్ మారిందా? అధికారంలో ఉండగా దర్శన భాగ్యమే గగనంగాడే పరిస్థితి. అలాంటిది ప్రతిపక్షంలోకి వచ్చాక నేరుగా కార్యకర్తలతో ఫోన్–ఇన్ కార్యక్రమాలు నడిపించేస్తున్నారట. ప్రతి రెండు రోజులకోసారి క్షేత్ర స్థాయిలో ఉండే సామాన్య కార్యకర్తలతో మాట్లాడుతున్నారట చంద్రబాబు. ఇక ప్రత్యేక పరిస్థితుల్లో అయితే, రోజుకు ఇద్దరు ముగ్గురితో మాట్లాడుతోన్న సందర్భాలూ ఉంటున్నాయట. ఈ మార్పు మంచిదే. కానీ అది శాశ్వతంగా ఉంటుందా..? అని పార్టీ వర్గాలు గుసగుసలాడుకుంటున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు ఒకలాగా.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా ఉండడమనేది రాజకీయ పార్టీల నేతలకు.. సర్వసాధారణమైన అంశమే. ఆయా ఆ పార్టీ.. ఈ పార్టీ అని తేడా లేకుండా అన్ని పార్టీల్లోనూ.. ఆయా నేతల గురించి.. ఆ పార్టీల అధినాయకుల గురించి చర్చించుకుంటూనే ఉంటారు. ఇక తెలుగుదేశం పార్టీలో అయితే ఇది రొటీన్ వ్యవహారంగా కన్పిస్తుంది. అధికారంలో ఉన్నప్పుడు ఒకలాగా.. ప్రతిపక్షంలో ఉంటే మరోలా కార్యకర్తలతో వ్యవహరించడం తెలుగుదేశాధినేత చంద్రబాబుకు అలవాటే. ప్రస్తుతం షరా మామూలుగానే తన పంథాను మార్చారు చంద్రబాబు.అయితే గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ.. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబులో తేడా బాగా కన్పిస్తోందట. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కార్యకర్తలు.. పార్టీ నేతలు గురించి పదే పదే ప్రస్తావించేవారని.. వాళ్లకి రెగ్యులర్‌గా అప్పాయింట్మెంట్‌లు ఇచ్చేవారని.. కానీ ఇప్పుడు ఆ స్టైల్ మార్చేసి, మరింత దగ్గరయ్యేలా బాబు వ్యవహరిస్తున్నారనట.ముఖ్యంగా ప్రస్తుత ప్రతిపక్ష పాత్రలో కార్యకర్తలతో.. క్షేత్ర స్థాయిలో పని చేసే నేతలతో చంద్రబాబు నేరుగా టచ్‌లోకి వెళ్లిపోతున్నారట. ఏదైనా ఇబ్బంది క్షేత్ర స్థాయిలో ఓ కార్యకర్తకు వస్తే వెంటనే సదరు కార్యకర్తకు ఫోన్ చేసి మాట్లాడేస్తున్నారట. తాజాగా తూర్పు గోదావరి జిల్లా కాచవరంలో ఓ మహిళా కార్యకర్తకు నామినేషన్ వేసే విషయంలో ఇబ్బంది ఎదురైతే ప్రెస్ మీట్ నుంచే నేరుగా ఫోన్ చేసి మాట్లాడారు. అండగా ఉంటానని చెప్పుకొచ్చారు. అలాగే కుప్పంలో దాడికి గురైన రమేష్ అనే కార్యకర్తకు అదే విధంగా ఫోన్ చేసి పరామర్శించారు.అయితే ఇదేదో స్థానిక ఎన్నికల సందర్భంగా జరిగిన వ్యవహారం కాదట.. చంద్రబాబు రెగ్యులర్‌గానే ఈ తరహాలో నేరుగా కార్యకర్తలకు టచ్‌లోకి వెళ్తున్నారట. చంద్రబాబు ఈ తరహాలో నేరుగా కార్యకర్తలతో టచ్‌లోకి వెళ్లడంతో పార్టీలో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఇదేదో అధికారంలో ఉన్నప్పుడు చేసి ఉంటే పరిస్థితి ఇక్కడి దాకా వచ్చేది కాదు కదా అంటున్నాయి పార్టీ వర్గాలు. అధికారంలోకి ఉన్నప్పుడు టచ్‌మీ నాట్ అన్నట్టు ఉండడం దేనికి..? అధికారం కొల్పోయాక.. కీప్ ఇన్ టచ్ అంటూ ఫోన్లు చేయడం దేనికంటూ గుసగుసలు పోతున్నారు.ఇంతా చేస్తున్నా.. పార్టీ కార్యకర్తల్లో మాత్రం ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టే ఎక్కడా లేని ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు చూపిస్తూ?. నేరుగా ఫోన్లు చేస్తున్నారని.. పార్టీ అధికారంలోకి వస్తే మాతో ఈ విధంగా ఉండగలరా అనేది అనుమానమేనని అంటున్నారట. అవసరం వచ్చినపుడు ఒకలా, అవసరం లేనప్పుడు మరోలా ఉండటం వల్ల అధినేతలకు క్రెడిబులిటీ సమస్య వస్తుందని చర్చించుకుంటున్నారట తమ్ముళ్లు. తమని కరివేపాకులా చూడకుండా ఉంటే బాగని ఆశిస్తున్నారట. కార్యకర్తలు ఏమనుకున్నా.. ఎలా అనుకున్నా.. చంద్రబాబులో ప్రస్తుతం వచ్చిన మార్పు.. శాశ్వతంగా ఉంటే బాగుంటుందని అనుకుంటున్నారట పార్టీ నేతలు. మరి చంద్రబాబు అలా ఉంటారా..?

# బెజవాడ లెక్కలు సరిచేయరా...

విజయవాడ, నవంబర్ 10, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీ అధికారంలో లేకపోయినా అంతర్గత కుమ్ములాటలో మాత్రం ముందుందనే చెప్పాలి. బెజవాడ టీడీపీ ఎప్పుడూ కలసికట్టుగా లేదు. టీడీపీలోనే రెండు సామాజికవర్గాలుగా విడిపోవడం ఆ పార్టీ మరింత బలహీనమవుతుందని చెప్పడానికి ఏమాత్రం సందేహం అవసరం లేదు. బెజవాడలో టీడీపీకి స్ట్రాంగ్ హోల్డ్ ఉంది. ఒకప్పుడు బెజవాడలో కమ్యునిస్టుల ఆధిపత్యం కొనసాగేది. కానీ తర్వాత అది టీడీపీకి డైవర్ట్ అయింది.2019 ఎన్నికల్లోనూ టీడీపీ విజయవాడ తూర్పు నియోజకరవర్గంతో పాటు పార్లమెంటు స్థానాన్ని గెలుచుకోవడానికి బెజవాడలో టీడీపీ బలాన్ని చెప్పకనే చెప్పింది. అయితే అధికారం కోల్పోయిన తర్వాత కలసి కట్టుగా ఉండాల్సిన బెజవాడ నేతలు కట్టుతప్పుతున్నారు. కేశినేని వర్సెస్ బెజవాడ నేతలుగా సీన్ మారిపోయింది. కార్పొరేషన్ ఎన్నికల్లోనే ఈ విభేదాలు బయటపడినా విజయవాడ టీడీపీ కమిటీ నియామకం మరోసారి అసంతృప్తులను రాజేసింది.బెజవాడ పట్టణంపై బుద్దా వెంకన్న, బొండా ఉమ లదే ఆధిపత్యం. వీరికే ఎక్కువ చంద్రబాబు ప్రాధాన్యత ఇచ్చారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కేశినేని నాని కుమార్తె శ్వేత ను మేయర్ అభ్యర్థిగా ప్రకటించడంతో విభేదాలు మరింత ముదిరాయి. నిధులు ఖర్చు పెట్టుకుంటారనే కేశినేనికి చంద్రబాబు ఆఫర్ ఇచ్చారు. ఎన్నికల్లో రెండు వర్గాల మధ్య మాటల యుద్ధం ముదరడంతో కేశినేని నాని సైలెంట్ అయ్యారు. అయితే తిరిగి చంద్రబాబు కేశినేని నానికి ప్రాధాన్యత ఇవ్వడం ప్రారంభించారు.టీడీపీ బెజవాడ కమిటీలో నాని వర్గీయులకు చంద్రబాబు పెద్ద పీట వేశారు. దీంతో బుద్దా, బొండా వర్గాలు రగిలిపోతున్నాయి. అయితే ఇప్పుడు అసంతృప్తిని వ్యక్తం చేసినా ఫలితం లేదు. అసలే పార్టీ కష్టాల్లో ఉంది. ఈ పరిస్థితుల్లో చంద్రబాబును చికాకు పెడితే అసలుకే ఎసరు వస్తుంది. అందుకే ప్రస్తుతానికి అసంతృప్తిని వారు అణుచుకున్నారు. సమయం వచ్చినప్పుడు తమ తడాఖా చూపించాలన్న ధోరణిలో బెజవాడ నేతలున్నారు. మొత్తం మీద బెజవాడ టీడీపీ బాగుపడే అవకాశాలు లేవు.

# చిగురుటాకులా చెన్నై

చెన్నై, నవంబర్ 10, ః(న్యూస్ పల్స్) ఇప్పటికే కురిసిన వర్షాలతో తమిళనాడు మొత్తం చిగురుటాకులా వణుకుతోంది. ఇంతలోనే మరో పిడుగు లాంటి వార్తను వాతావరణ మోసుకొచ్చింది. మరోసారి అతిభారీ వర్షాలు చుట్టుముట్టబోతున్నట్టు హెచ్చరికలు వినిపిస్తున్నాయి. దీంతో చెన్నై నగరాసులను భయంతో కూడిన మేఘాలు కమ్మేశాయి. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కారణంగా.. అల్పపీడనం ఏర్పడింది. రేపు ఉదయానికల్లా ఇది తమిళనాడు వైపు వచ్చే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. దీని ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది వాతావరణ శాఖ. ముఖ్యంగా చెన్నై నగంరలో 20 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి.ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా.. చెన్నై నగరం అస్తవ్యస్తమైంది. చెన్నై సహా 28 జిల్లాల్లో భారీవర్షాలు కురిశాయి. అత్యధికంగా నాగపట్నంలో 30, కార్తైక్కల్‌లో 29 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. మేటూరు, భవాని సాగర్ డ్యామ్.. ప్రమాదకరంగా మారాయి. చెక్ డ్యామ్‌లు.. ఎక్కడికక్కడ దెబ్బతిన్నాయి.తమిళనాడు తీర ప్రాంతంలో మంగళవారం రాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. కావేరి పరీవాహక జిల్లాల్లో వేలాది ఎకరాల్లో భూములు నీట మునిగాయి. ఈ వర్షాల ప్రభావంతో తమిళనాడులోని కనీసం 20 జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు.ఇటు నెల్లూరుతో పాటు గ్రేటర్ రాయలసీమకు ఇదే హెచ్చరికలు వినిపిస్తున్నాయి. నెల్లూరు, ప్రకాశం, కడప, చిత్తూరు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురవబోతున్నాయి. ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇంకో రెండు రోజుల పాటు పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్ ప్రకటించడం ఆందోళన కలిగిస్తోంది.రాయలసీమ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో సోమశిల జలాశయానికి భారీగా వరద వస్తోంది. మరోవైపు పెన్నా ఉపనదులన్నీ ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. సోమశిలకు ప్రస్తుతానికి 19వేల క్యూసెక్కుల నీరు వస్తుండగా.. 19,500 క్యూసెక్కులను కిందకు వదులుతున్నారు అధికారులు. జలాశయంలో ప్రస్తుతం 71. 296 క్యూసెక్కుల నీరు ఉంది.సుళ్లూరుపేటలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి.

# నెల్లూరులో ఏం చేద్దాం

నెల్లూరు, నవంబర్ 10, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఏదో ఒక విధంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు ఆయనకు అనుకూలంగా లేవు. అధికారంలో ఉన్న వైసీపీకే ఎక్కువ శాతం మున్సిపాలిటీలు దక్కే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికలు సజావుగా జరగడం లేదని ఆరోపిస్తూ ముందుగానే చంద్రబాబు తన ఓటమిని, నిస్సహాయతను అంగీకరిస్తున్నట్లు కనపడుతూనే ఉంది.తెలుగుదేశం పార్టీ దీన స్థితి నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికలను చూస్తే అర్థమవుతుంది. వైసీపీ తో టీడీపీ నేతలు కుమ్మక్కయ్యారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. బలహీనమైన అభ్యర్థులను ఖరారు చేసి ఎన్నికల వాతావరణాన్ని వైసీపీకి టీడీపీ స్థానిక నేతలు అనుకూలంగా మార్చివేశారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 54 డివిజన్లు ఉన్న నెల్లూరు కార్పొరేషన్ లో బలహీన మైన అభ్యర్థులను బరిలోకి దింపారని చంద్రబాబుకు ఫిర్యాదులు అందాయి.దీంతో ఏం చేయలేని నిస్సహాయ స్థితిలో నెల్లూరు ఎన్నికను రద్దు చేయాలని చంద్రబాబు కోరుతున్నారు. అక్కడ రెండు నియోజకవర్గాలకు ఇన్ ఛార్జులుగా ఉన్న అజీజ్, కోటం రెడ్డి శ్రీనివాసులు రెడ్డిలపై పార్టీ సీనియర్ నేతలు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎవరినీ సంప్రదించకుండానే గెలిచే అభ్యర్థులను వీరిద్దరూ పక్కన పెట్టారని స్వయంగా సీనియర్ నేతలే ఆరోపిస్తుండటం విశేషం.ఈ నేపథ్యంలో చంద్రబాబు నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలపై ముందుగానే ఆశలు వదులుకున్నారు. అందుకే ఎన్నికల కమిషన్ కు నెల్లూరు ఎన్నికను రద్దు చేయాలని కోరుతున్నారు. దీంతో పాటు ప్రజల్లోకి వెళ్లేందుకు రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు సిద్ధమయ్యారు. పెట్రోలు, డీజిల్ పై వ్యాట్ తగ్గించాలని కోరుతూ నేడు రాష్ట్ర వ్యాప్త ధర్నాలకు దిగడం కూడా కొద్దో గొప్పో ఓటర్లు తమకు అనుకూలంగా మారతారనే. మొత్తం మీద చంద్రబాబుకు సొంత పార్టీ లోనే కోవర్టులు తయారయినట్లు స్పష్టమయింది. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది చూడాలి.

# ఏపీలో మూడో పార్టీ అవసరమా..

విజయవాడ, నవంబర్ 10, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ లో జరిగే రాజకీయ పరిణామాలను చూస్తుంటే ఇద్దరిలో ఎవరికీ ఎవరు తక్కువ కాదు అనిపిస్తుంది. చంద్రబాబు రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు. అమరావతి పేరు చెప్పి అబద్ధాలతో ఐదేళ్లు కాలం గడిపేశారు. తీరా ఎన్నికలు వచ్చే సరికి తాయిలాలు ఇచ్చినా ఫలం దక్కలేదు. ఇక జగన్ కూడా ముఖ్యమంత్రి అయి రెండున్నరేళ్లవుతున్నా సంక్షేమ పథకాల పేరిట ప్రజలకు డబ్బులు పంచి పెట్టడమే తప్ప అభివృద్ధిని పక్కన పెట్టేశారు. అన్ని వర్గాల్లో క్రమంగా జగన్ ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రారంభమయింది.ఇద్దరు నేతల పోకడలను చూసిన ప్రజలు ప్రత్యామ్నాయం కోరుకుంటున్నారనే అనుకోవాలి. అయితే అది పవన్ కల్యాణ్ రూపంలో మాత్రం కాదు. మరో రూపంలో ఏదైనా బలమైన ప్రత్యామ్నాయం వస్తే ఏపీలో ప్రజలు ఖచ్చితంగా అటువైపు మొగ్గు చూపే అవకాశముంది. జగన్, చంద్రబాబు?ఈ ఇద్దరిలో ఎవరు అధికారంలో ఉన్నా ఏపీ అభివృద్ధి జరగదనేది వాస్తవం. ఇద్దరూ పరమ శత్రువులుగానే చూసుకుంటే రాజకీయ అణిచివేతలకే ప్రాధాన్యత ఇస్తారు.చంద్రబాబు ఏమీ శుద్ధపూస కాదు. ఆయన అధికారంలో ఉన్నప్పుడు జగన్ ను ప్రతిపక్షంగా గుర్తించలేదు. అసెంబ్లీలో సయితం వైసీపీ నేతల నోళ్లు నొక్కేశారు. అఖిలపక్ష సమావేశం అనేది బీజేపీతో కలసి ఉన్నంతకాలం జరపలేదు. 23 మంది ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుని జగన్ ను బలహీనం చేయాలనే చూశారు. ఐదేళ్ల పాటు చంద్రబాబు చేసింది ఏమైనా ఉందా? అంటే జగన్ బలపడకూడదనే. వైసీపీ ఎమ్మెల్యేలకు నిధులు ఇవ్వకుండా, నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జిలకు బాధ్యతలను అప్పగించారు.ఇక ఇప్పుడు జగన్ కూడా అంతే. చంద్రబాబును అసలు ప్రతిపక్ష నేతగా గుర్తించడం లేదు. టీడీపీని లేకుండా చేయడమే ఆయన పనిగా పెట్టుకున్నారు. టీడీపీ ఆర్థిక మూలాలపై దెబ్బకొట్టారు. ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. న్యాయస్థానాల ద్వారా టీడీపీ అడ్డుకుంటుందని ఆరోపణలు చేస్తున్న వైసీపీ గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి కేసులు గుర్తు లేదా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. జగన్ అభివృద్ధికంటే టీడీపీని అణగదొక్కడంపైనే ఫోకస్ పెట్టారు. సో.. ఇద్దరిలో ఎవరిపైనా జాలి పడాల్సిన, సానుభూతి కురిపించాల్సిన అవసరం లేదు. దీంతో ఏపీ ప్రజలు ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారు. మరి బలమైన మూడో ప్రత్యామ్నాయం వచ్చే వరకూ ఏపీకి పట్టిన గ్రహణం వీడదన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పేరుతో వసూళ్లు

రాజమండ్రి, నవంబర్ 10, (న్యూస్ పల్స్)పట్టాల రిజిస్ట్రేషన్ పేరుతో ప్రభుత్వం ప్రజల భారాలు మోపేందుకు సిద్ధమైంది. ఎప్పుడో 30 ఏళ్ల క్రితం ఇచ్చిన పట్టాలకు ఇప్పుడు డబ్బులు కట్టాలంటూ ఆదాయ సముపార్జన కార్యక్రమాన్ని మొదలుపెట్టింది. దీని ద్వారా డిసెంబర్లోపు రాష్ట్రప్రభుత్వం సుమారు రూ.4,500 కోట్ల నుంచి రూ.8,000 కోట్ల వరకూ వసూలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించింది. దీంతో వాలంటీర్లు యజమానులను ఒత్తిడి చేస్తున్నారు. గతంలో రిజిస్ట్రేషన్ పూర్తయిన వారూ వన్‌టైం సెటిల్మెంట్ కింద డబ్బులు కట్టాల్సిందేనని నోటీసులు ఇస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1983 నుండి 2011 మధ్యకాలంలో పేదలకు ఇళ్లు నిర్మించి ఇచ్చారు. సబ్సిడీలోను ప్రభుత్వమే ఇస్తోంది. అనంతరం వాటిని మాఫీ చేయడమో, లేక ప్రభుత్వ హామీ మేరకు ఎన్నికల సమయంలో వదిలేయడమో జరుగుతోంది. ఇలాంటి పట్టాలు పొందిన వారు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 లక్షల మంది వరకూ ఉన్నారు. 2011 ముందు వరకూ కేటాయించిన ఇళ్లు, పట్టాలకు సంబంధించి బ్యాంకుల్లో బకాయి ఉన్న వారు వన్‌టైం సెటిల్‌మెంట్ కింద కొంత మొత్తాన్ని చెల్లిస్తే బకాయి రద్దు చేసి కొత్త పట్టాలు ఇస్తామని ఇటీవల వైసిపి ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో సొంత దారులకు (ఒరిజినల్ ఎలాటీ) పదివేలు, చేతులు మారిన వారికి రూ.20 వేలు చొప్పున నిర్ణయించారు. మున్సిపాలి టీల్లో కేటాయించిన వ్యక్తే ఉంటే రూ.15 వేలు, చేతులు మారితే రూ.30 వేలు, కార్పొరేషన్లలో అయితే రూ.20 వేలు, మరొకరి చేతుల్లోకి వెళితే రూ.40 వేలు చొప్పున ఫీజు నిర్ణయించారు. అసెస్మెంట్ల ప్రకారం ఈ మొత్తం రూ.8000 వేల కోట్ల వరకూ అవుతుంది. ప్రసుత్తం రాష్ట్రంలో ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో శివారు ప్రాంతాలన్నీ దాదాపు బకాయిలున్న ఇళ్లే ఉన్నాయి. వాస్తవంగా పట్టణాలు, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాల్లో కొంతవరకూ సొంత దారులు చేతుల్లోనే ఉన్నా ఎక్కువశాతం చేతులు మారిపోయాయి. ఇప్పుడు వారందరూ డబ్బు చెల్లించాల్సిందే. విజయవాడ లాంటి కార్పొరేషన్లలో గతంలో వామ పక్ష కార్పొరేటర్ల ఆందోళనల మేరకు పట్టాలకు రిజిస్ట్రేషన్లు కూడా పూర్తిచేశారు. సొంత ఆస్తిగా మార్చేశారు. ఇప్పుడు వాటికి కూడా నోటీసులు జారీచేస్తున్నారు. రిజిస్ట్రేషన్లు చేయడం మంచిదే అయినప్పటికీ ఆ పేరుతో భారీ ఎత్తున వసూళ్లకు దిగడం పేదలపై పనుభారం వేయడమే అవు తుంది. కరోనాలో పనులు లేక ప్రజలు ఇబ్బందులు పడు తుంటే ఇంత పెద్దమొత్తంలో ఫీజులు నిర్ణయించడం సరి కాదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకసారి రిజిస్ట్రేషన్ పూర్తయిన వారు కూడా పాత బకాయిలు కట్టాల్సిందేనని ప్రభుత్వాధికారులు ఒత్తిడి చేస్తున్నారు. విజయవాడ లాంటి నగరంలో పాయకాపురం, శాంతినగర్, ఎల్‌బిఎస్‌నగర్, రాజీవ్‌నగర్, కండ్రికలో ఇళ్లన్నీ ప్రభుత్వం నిర్మించి ఇచ్చినవే. వాటి నుండి ఇప్పుడు డబ్బులు వసూలు చేస్తున్నారు. అదే సమయంలో జీప్లస్ 3 పద్దతిలో కట్టిన ఇళ్లకు సంబంధించి బ్యాంకులు లోన్లు మంజూరు చేశాయి. వీటికి వన్‌టైం సెటిల్‌మెంట్ సాధ్యపడదని కార్పొరేషన్ అధికారులు చెబుతున్నారు. కండ్రికలో 2002లో నరసింహారావు అనే వ్యక్తి ఇళ్లు నిర్మించుకోగా ఇప్పుడు లోను ఉందని, ఇంటికి రూ.20 వేలు చెల్లించాలని నోటీసులు ఇచ్చారు. డిసెంబర్ లోపు డబ్బులు చెల్లించాల్సిందేనని 1997లోనే ఇల్లు నిర్మించుకున్న శివనాగరాజుకూ నోటీసు ఇచ్చారు.పట్టణ ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలకు రిజిస్ట్రేషన్లు చేయడం మంచిదేనని,

అదే సమయంలో వేలల్లో ఫీజ్లులు నిర్ణయిం చడం ఎంతవరకూ సమంజసమని పట్టణ పౌర సంఘాల సమాఖ్య కన్వీనర్ సిహెచ్.బాబూరావు ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఉచితంగా అందరికీ పట్టాలు ఇస్తామని చెప్పి ఇప్పు డు ఇళ్ల పంపిణీనీ ఖజానా నింపుకునే కార్యక్రమంగా చేయ డం సరైన పద్ధతి కాదన్నారు. వాలంటీర్లు ఇంటింటికీ తిరిగి నోటీసులు ఇస్తూ వారం రోజుల్లో కట్టకపోతే జప్తు చేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. పట్టాలు లేనివారికి నామ మాత్రపు ధరకు ఇస్తే ఇబ్బంది లేదని, ఉన్నవారిని కూడా బెది రించడం ఏమిటని ప్రశ్నించారు. ఇటీవల కాలంలో బహుళ అంతస్తుల పద్ధతిలో ఇళ్లు నిర్మించి ఇచ్చారని, వారికి మాత్రం ఈ పథకం వర్తింపజేయడం లేదని, వారిని కూడా ఈ పథకం లో చేర్చి తక్కువ ధరకు రిజిస్ట్రేషన్ చేయాలని కోరారు.

## ఆర్టీసీల్లో పీపీపీ నిర్మాణాలు



విజయవాడ, నవంబర్ 10, (న్యూస్ పల్స్)ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకంటూ ఎపిఎస్ ఆర్‌టిసి స్థలాలను బస్ టెర్మినల్ పేరుతో ప్రైవేటుకు కట్టబెట్టేందుకు రాష్ట్రప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. విజయవాడ, గుంటూరు, కర్నూలు, తిరుపతి, విశాఖపట్నం లాంటి చోట్ల ఎపిఎస్ ఆర్‌టిసి నిర్వహణలోనే దాదాపు అన్ని వసతులతో కూడిన బస్టాండ్లు ఉన్నాయి. ఈ బస్టాండ్లలో వాణిజ్య సముదాయాల నుంచి అద్దెల రూపేణా ఆర్‌టిసికి అదనపు ఆదాయం కూడా వస్తోంది. ఇప్పుడు పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) పద్ధతిలో నగరాల్లోని రూ.కోట్లు విలువ చేసే ఆర్‌టిసి స్థలాల్లో బస్ టెర్మినల్ నిర్మాణాలకు పూనుకోవడం పట్ల ఆర్‌టిసి కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో మొదటి విడత కింద ప్రయోగాత్మకంగా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కర్నూలులో బస్ టెర్మినల్‌ను పిపిపి పద్ధతిలో చేపట్టేందుకు ఆర్‌టిసి కార్యాచరణ తయారు చేస్తోంది. తిరుపతిలో 13 ఎకరాల్లో, విశాఖలో మూడెకరాల్లో, కర్నూలులో రెండెకరాలు, విజయవాడలోని ఆటోనగర్‌లో రెండెకరాల స్థలాల్లో పిపిపి పద్ధతిలో నిర్మించే బస్ టెర్మినల్‌లో వాణిజ్య సముదాయాలతోపాటు మల్టీప్లెక్స్‌లు, కన్వెన్షన్ హాల్స్, స్టార్ హోటల్స్ నిర్మించనున్నారు. బహుళ అంతస్తులతో నిర్మించే ఈ బస్ టెర్మినల్స్ మొదటి రెండు ఫ్లోర్లను ఆర్‌టిసికి కేటాయించి, మిగిలిన అంతస్తులంతా వాణిజ్య సంస్థలకు ఇచ్చేలా కార్యాచరణ తయారుచేస్తున్నట్లు ఆర్‌టిసికి చెందిన ఇంజినీరింగు అధికారులు చెబుతున్నారు. ఎపిఎస్ ఆర్‌టిసియే బస్ టెర్మినల్స్ ప్రైవేట్ పద్ధతిలో కాకుండా నేరుగా నిర్మాణాలు చేపట్టాలని ఆర్‌టిసి కార్మికులు కోరుతున్నారు. రూ.కోట్లు విలువ చేసే ఆర్‌టిసి స్థలాలు ప్రైవేటు వారి చేతుల్లో పెట్టకుండా ఆర్‌టిసి గానీ, ప్రభుత్వం గానీ బస్ టెర్మినల్స్ నిర్మించాలని ఆర్‌టిసిలోని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## హోరాహోరీగా బెతంచెర్ల పురపోరు

కర్నూలు నవంబర్ 10, (న్యూస్ పల్స్) కర్నూలు జిల్లా బేతంచెర్ల పురపోరు ప్రచారం హోరాహోరీ గా సాగుతోంది నామపత్రాల ఉపసంహరణ ఘట్టం ముగిసింది. దింతో రెండు ప్రధాన పార్టీలు టీడీపీ, వైసిపై తమ వ్యూహాలకు పదును పెట్టాయి. ఇరవై వార్డుల్లో అత్యధిక స్థానాలు గెలిచేందుకు టీడీపీ ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళుతోంది. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సొంత ఇలాకా కావడంతో అధికార పార్టీ సైతం వార్డులు మొత్తం కైవసం చేసుకుంటామన్న ధీమాతో అడుగులు వేస్తోంది. ఈనెల 15వ తేదీ పోలింగ్ జరగనున్న నేపథ్యంలో... ఉన్న తక్కువ సమయంలో ఓట్లు రాబట్టేందుకు నాయకులు వేగంగా పావులు కదుపుతున్నారు.నగర పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ వైసీపీ ఇరవై వార్డులకుగాను 19 స్థానాల్లో పోటీ చేస్తుండగా 16వ వార్డు సీపీఎంకు ఇచ్చారు. ప్రధాన ప్రతిపక్షమైన టీడీపీ ఇరవై వార్డుల్లోనూ పోటీ చేస్తోంది. బీజేపీ ఆరు వార్డులు, జనసేన ఏడు వార్డుల్లో బరిలో నిలవగా స్వతంత్రులు 40 మంది పోటీలో ఉన్నారు. మొత్తం 93 మంది ఎన్నికల బరిలో నిలిచారు.

## కుప్పంలో ఉద్రిక్తత టీడీపీ నేతల ఆరెస్టు

కుప్పంనవంబర్ 10, (న్యూస్ పల్స్) చిత్తూరు జిల్లా కుప్పంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కుప్పం మున్సిపాలిటీకి ఎన్నికలు సమీపిస్తుండడంతో ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. అమర్నాథ్ రెడ్డితోపాటు.. టీడీపీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నానిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం రాత్రి 11 గంటలకు అరెస్టు చేశారు. బీసీఎన్ గెస్ట్ హౌజ్ ల వున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. సోమవారం అభ్యర్థుల జాబితా విడుదల చేయలేదని.. 14వ వార్డును ఫోర్జరీ సంతకలతో ఏకగ్రీవం చేసుకున్నారని.. టీడీపీ నేతలు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేసిన విషయం తెలిసిందే. టీడీపీ అభ్యర్థి ప్రకాశ్ నామినేషన్ను ఫోర్జరీ సంతకాలతో ఉపసంహరించుకున్నట్లు చూపించారని పార్టీ నేతల ఆరోపణ. ఈ మేరకు 19 మంది టీడీపీ నేతల మీద కుప్పం పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో ఇద్దరినీ మాత్రమే అదుపులోకి తీసుకున్నారు. ఐపీసీ 143, 147,353, 427,149 సెక్షన్స్ కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. ఉదయం నుంచి సైలెంట్ గా ఉండి.. మంగళవారం రాత్రి టీడీపీ నేతలు బస చేస్తున్న హోటల్ వద్దకు వెళ్లి అరెస్టు చేశారు. ఎమ్మెల్సీ దొరబాబు, టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడులకు 41ఏ నోటీసులు ఇచ్చి, అరెస్టు చేసి వారి సొంత ప్రాంతాలకు తరలించారు.

## కుమార్తె మృతిపై తల్లి న్యాయ పోరాటం

విశాఖపట్నం నవంబర్ 10, (న్యూస్ పల్స్)గత ఏడాది అక్టోబర్ 1న తన కుమార్తె జి.మధు(19)ని ఎవరో హత్యచేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారని, ఆ కేసు పునర్విచారణ చేపట్టి వాస్తవాలు వెలికితీయా లని మృతురాలి తల్లి ఎంవీ భాను కోరారు. ఈ రోజు విశాఖపట్నం ప్రెస్ క్లబ్ లో మృతిరాలి తల్లి విలేకరుల సమావేశం లో మాట్లాడారు. తమ స్వస్థలం చోడవరమని, మూడేళ్లుగా రాంనగర్ లో నివసిస్తున్నామని తెలిపారు. తాను ఖతర్ లో మూడేళ్లుగా ఉద్యోగం చేస్తుండగా కుమార్తెలు ఇద్దరూ రామనగర్ లో ఉండేవారని తెలిపారు. ఈ క్రమంలో గత ఏడాది అక్టోబర్ 1న రాత్రి 11.30 గంటలకు తన చిన్న కుమార్తె మధు ఫోన్లో మాట్లాడిందని.. మరుసటి రోజు వేకువ జామున 2.40 గంటలకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిందని పోలీసులు చెప్పారన్నారు. ఈ కేసు విషయమై చాలా సార్లు పీఎం పాలెం సీఐ రవికుమారిని కలిసినప్పటికీ సరిగ్గా స్పందించ లేదని వివరించారు. తన కుమార్తె మరణించే సమయంలో శరీరంపై బంగారు చైన్, రెండు ఉంగరాలు, విలువైన బ్రాస్లెట్ ఉన్నాయని... వాటి కోసం హతమార్చి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరిం చి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటన కొమ్మాది సమీపంలో జరిగిందని, అక్కడి వైఎస్సార్ నగర్ లో గల సీసీ కెమారాల ఫుటేజీ పరిశీలిస్తే వాస్తవాలు వెలుగు చూస్తాయని, ఆ దిశగా పోలీసులు కేసు పునర్విచారణ చేపట్టాలని ఆమె కోరారు.

## పరిటాల, జేసా.. ఆసక్తికర పరిణామం

అనంతపురం, నవంబర్ 10, (న్యూస్ పల్స్)అనంత రాజకీయాల్లో ఆసక్తికర సీన్ కనిపించింది. పరిటాల శ్రీరామ్, జేసీ ప్రభాకర్ రెడ్డి ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఆలింగనం చేసుకున్నారు. మాట్లాడుకున్నారు. ఈ సీన్ చూసిన రాయలసీమ జనం మురిసిపోతున్నారు. ఆనంద పడుతున్నారు. అయితే ఇందులో స్పెషల్ ఏముందని చాలా మందికి డౌట్ రావచ్చు. ఎందుకంటే ఈ ఇద్దరూ టీడీపీ నాయకులే.. ఇందులో ప్రత్యేకత ఏముందన్నదే కదా మీకొచ్చిన డౌట్.. నిజమే. కానీ ఒక్కసారి ఈ రెండు కుటుంబాల గత చరిత్ర చూస్తే మాత్రం ఇది కచ్చితంగా ప్రత్యేక దృశ్యమే అని చెప్పాలి.ఒకప్పుడు అనంత జిల్లాలో పరిటాల, జేసీ కుటుంబాల మధ్య పచ్చగడ్డి వేయకుండానే భగ్గుమనేది. అప్పుడు జేసీ బ్రదర్స్‌ది కాంగ్రెస్. పరిటాల రవి వర్సెస్ జేసీ బ్రదర్స్. ఓ రేంజ్ హైవోల్టేజ్ పాలిటిక్స్ నడిచేవి. పరిటాల మర్డర్ విషయంలోనూ అప్పట్లో జేసీ ఫ్యామిలీపై ఆరోపణలు వచ్చాయి. అయితేపరిస్థితులు మారాయి. జేసీ బ్రదర్స్ టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆ తర్వాత కూడా కొన్ని రోజులు విభేదాలు కొనసాగినా ఈ మధ్యే కాస్త చేంజ్ వచ్చింది. గతంలో జేసీ కుమారులను కలిశారు పరిటాల శ్రీరామ్‌తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి నారా లోకేష్ అనంతపురం జిల్లా పర్యటన సందర్భంగా ఆ సీన్ కనిపించింది. జిల్లా సరిహద్దులో లోకేష్‌కు స్వాగతం పలికేందుకు తాడిపత్రి మున్సిపల్ ఛైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి అక్కడి చేరుకున్నారు. అదే సమయంలో అక్కడికి టీడీపీ యువనేత పరిటాల శ్రీరామ్ అక్కడికి చేరుకున్నారు.పరిటాల శ్రీరామ్ అక్కడున్న టీడీపీ నేతల్ని ఆప్యాయంగా పలకరించుకుంటూ ముందుకెళ్లారు. ఆ తర్వాత అక్కడే ఉన్న జేసీ ప్రభాకర్‌రెడ్డి దగ్గరకు వెళ్లారు. ఇద్దరూ ఆలింగనం చేసుకున్నారు. శ్రీరామ్ భుజాలపై చేతులు వేసి కుశల ప్రశ్నలు వేశారు. ఇద్దరూ కలిసి లోకేష్ కోసం కొద్దిసేపు ఎదురు చూశారు. అంతే ఆత్మీయంగా రెస్పాండ్ అయ్యారు శ్రీరామ్. ఈ సీన్ ఇప్పుడు అనంత పాలిటిక్స్‌లో హాట్‌టాపిగా మారింది..ఈ వీడియో, ఫోటోలు సోషల్ మీడియాలో ఇప్పుడు దుమ్మురేపుతున్నాయి. అలాగే రాయల సీమలోని అన్ని రాజకీయ వర్గాలు ఖుషీ అవుతున్నారు. పరిటాల, జేసీ ఫ్యామిలీ ఒకే వేదిక మీదకు రావడం వల్ల మంచి మెసేజ్ ఇచ్చారని.. ఇది శుభపరిణామం అనే చర్చ టీడీపీ వర్గాల్లో జరుగుతోంది. ఏదమైన అనంతపురం ప్రజలు మాత్రం మురిసి పోతున్నారు

## వాకర్స్ ధర్నా



విజయవాడ నవంబర్ 10, (న్యూస్ పల్స్)మాకినేని బసవపున్నయ్య స్టేడియం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గత 20 రోజుల నుంచి కార్పొరేషన్ అధికారులు సిబ్బంది చెత్త వాహనాలను స్టేడియంలో నిలిపి వేయడంతో క్రీడాకారులకు వాకర్స్ కు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత అధికారులు ఒక వారం రోజుల్లో చెత్త వాహనాలు తరలిస్తామని మాటిచ్చారు. కానీ ఆచరణలో ఆ పని చేయకపోగా ఈరోజు ఉదయం క్రీడాకారులు వాకర్స్ ని గేటు ముందు అడ్డకొని లోపలకి రానీయకుండా చేశారుజ వెంటనే మమ్మల్ని లోపలికి పంపించాలని గేటు ముందు క్రీడాకారులు వాకర్స్ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో డివైఎఫ్ఐ సెంట్రల్ సిటీ నాయకులు ఎస్కె నిజాముద్దీన్ ఎస్.కె పిరు పాల్గొని మాట్లాడుతూ స్టేడియం ఏర్పాటు చేసి ఇన్ని సంవత్సరాల్లో అవుతున్న ఇప్పటివరకు ఎవరు స్టేడియం లోపలకి రావద్దని అడ్డుకోలేదని అన్నారు. కార్పొరేషన్ అధికారులు ఇలా ఇప్పుడు అడ్డుకోవడం సరికాదని రోజుకు 300 నుంచి 500 మంది స్టేడియంలో వాకర్స్ క్రీడాకారులు పాల్గొంటారని ఇలా అడ్డుకోవడం కార్పొరేషన్ అధికారులు కి ప్రభుత్వానికి తగదని అన్నారు. ఆర్ఎఫ్వో వా ఫోన్లో మాట్లాడుతూ రెండు రోజుల్లో స్టేడియం లోపల ఉన్న చెత్త వాహనాలు తొలగిస్తామని హామీ ఇవ్వడంతో అధికారుల మాటకి గౌరవం ఇచ్చే క్రీడాకారులు వాకర్స్ రెండు రోజుల్లో తీసేయాలని కోరడం జరిగింది

## తాడేపల్లి మిలటరీ విశ్రాంత ఉద్యోగిని మోసం చేసిన కిలాడీ నకిలీ డాక్టర్

తాడేపల్లి నవంబర్ 10, (న్యూస్ పల్స్)ఇప్పటం గ్రామంలో నివాసం ఉంటూ మిలటరీ లో పనిచేస్తున్న కార్తీక్ అనే వ్యక్తి ఆరోగ్య పరిస్థితి అంత బాగా లేక పోవడంతో కొంతకాలం నుంచి ఇంటి వద్దే ఉంటున్నాడుఫిజియోథెరపీ డాక్టర్ పేరుతో పరిచయమై తన భార్యకు వైద్య సేవలు అందిస్తూ గతకొంతకాలంగా వారికి వారి పిల్లలకు దగ్గరైందిపెద్ద హాస్పిటల్ పెట్టబోతున్నాం కోటిన్నర లోను వస్తందని చెప్పడంతో ఆమెను నమ్మి దాదాపు 60 లక్షల వరకు నగదు, పది లక్షల వరకు బంగారం మరియు సొంత ఇంటి కాయితాలు కూడా తాకట్టు పెట్టింది మరి మోసం చేసిన మహిళమంగళగిరిలో రోజా హాస్పిటల్స్ పేరుతో హాస్పిటల్ నిర్వహిస్తూ పరిసర ప్రాంతాల్లో ఫిజియోథెరపిస్ట్ గా పని చేస్తున్నా రోజా అనే మహిళ సాక్షాత్తూ మిలటరీ కుటుంబాన్ని మోసం చేయడం సంచలనంగా మారింది ఆ కుటుంబం నుంచి డబ్బులు తీసుకోవడమే కాక ఇంటి కాయితాలు తాకట్టు పెట్టింది మరి చివరకు నాకేం తెలియదు అనడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది తీరా చూస్తే తే పెదకాకాని ఎస్.ఐ వినోద్ కుమార్ తో గత కొద్ది సంవత్సరాలుగా ప్రేమలో ఉన్న ఆమె గత సంవత్సరం పెళ్లి చేసుకోవడంతో అక్కడి నుంచి వేధింపులు మొదలయ్యాయి వారు డబ్బులు ఇవ్వకపోగా అప్పులు చేస్తే ఇవ్వాల్సిన రూలేమీ లేదంటూ మీకు చేతనైన చేసుకోండి అంటూ ఎస్సై వినోద్ కుమార్ మాట్లాడటం తో బాధితులు దిక్కులేని పరిస్థితుల్లో పోలీసులను ఆశ్రయించారు సంపాదించినదంతా పోవడంతో ఆ కుటుంబం మాకు ఆత్మహత్య తప్ప మరో మార్గం లేదు అంటూ కన్నీటి పర్యంతమయ్యారు మిలటరీ లో సేవలందించి దాచుకున్న డబ్బు మహిళ కాజేయటంతో పాటు ఎస్సై వినోద్ కుమార్ నుంచి బెదిరింపులు రావడంతో దిక్కుతోచని స్థితిలో కార్తీక్ కుటుంబం ఉంది పెళ్ళికి ముందే ప్రేమలో ఉంటూనే బతి వినోద్ కుమార్ ఆమెతో కలసి మోసానికి పాల్పడినట్లు బాదితులు ఆరోపణపోలీసులు తమకు న్యాయం చేసి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## పార్టీ కోసం కష్టపడే వారి పదవీ తొలగించడం అన్యాయం

**మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి**

కోరుట్ల నవంబర్ 10మెట్ పెల్లిపట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఉనికి కోల్పోతున్న సమయంలో పార్టీ జెండాను భుజాన వేసుకుని పార్టీ కోసం కష్టపడిన వ్యక్తి మహ్మద్ ఖుతుబొద్దిన్ పాష అని అతనిని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్ష పదవి నుండి తొలగించడం అన్యాయమని మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి అన్నారు. బుధవారంమెట్ పెల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పార్టీ కోసం కష్టపడే వారికి పదవులు వరిస్తాయని పదే పదే పలు సమావేశాల్లో చెబుతున్నప్పటికీ కొందరు కోరుట్ల నియోజక వర్గ నాయకులు వారి స్వార్థం కోసం నిత్యం ప్రజా సమస్యల పై పోరాటం చేస్తున్న వ్యక్తిని పదవి నుండి తొలగించారని అన్నారు. ప్రతి పక్షం లో ఉంటూ నిత్యం ఎమ్మెల్యే వైఫల్యాలను ఎత్తి చూపుతూ ఉండడమే ఆయన చేసిన తప్పిదమా అని ప్రశ్నించారు. దొరలు దొరలకు మద్దతు పలుకుతూ. ప్రశ్నించే వ్యక్తి పదవి తొలగించారు అని అన్నారు. ఆ నాయకులు నూటికి నూరు శాతం అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారని. అంతే కాకుండా అణగారిన వర్గాల మైనార్టీ వ్యక్తి ఉన్నత పదవులలో కొనసాగడం జీర్ణించుకోలేక పోతున్నారని అందుకే పట్టణ అధ్యక్షి పదవి నుండి తొలగించారని నియోజకవర్గం లో ఉన్న రెండు పట్టణాలలో ఒక మెట్ పల్లి లో మాత్రమే పట్టణ అధ్యక్షుడిని తొలగించడం వెనక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పార్టీ నిబంధనల ప్రకారం పట్టణంలోని అన్ని వార్డుల ఇంచార్జ్ ల, తాజా, మాజీ పార్టీ కౌన్సిలర్ల అభిప్రాయం తో నియామకం చేపట్టవలసి ఉన్న కొందరు నాయకులు పార్టీ నిబంధనలు ఉల్లంగిస్తున్నారని పార్టీ నియమనిబంధనలు పాటించకుండా ఒంటెత్తు పోకడలు ప్రదర్శిస్తున్న వారికి భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మైనారిటీ పట్టణ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అఫ్రోజ్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ అజారుద్దీన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ రహీమ్ ఉద్దీన్ ఉప సర్పంచ్ అగ్గ బాలయ్య యూత్ నాయకులు సర్తాజ్,అజీన్,మొఖీమ్,తబ్ రేన్ ,సోహైల్,మాజర్,బాబా,ఫరోక్,అర్షద్,సాజీల్, తదితరులు పాల్గొన్నారు.

## స్కూలు బస్సుల తనిఖీలు

ఏలూరు నవంబర్ 10, (న్యూస్ పల్స్)పశ్చిమ గోదావరి జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో స్కూల్ బస్సులు తనిఖీ మొదలైంది.ఏలూరు జ్యూట్ మిల్ సెంటర్లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మృ త్యుంజయరావు ఆధ్వర్యంలో ఒక బృందం స్కూల్ బస్సులు ఉదయమే తనిఖీ చేసింది. బస్సులు రవాణాశాఖ ధ్రువీకరణ పత్రాలు పొందిఉన్నాయా? లేదా?వాటి కండిషన్ ఎలా ఉంది అన్న అంశాలను రవాణాశాఖ అధికారులు పరిశీలించారు. ఉదయమే స్కూల్ బస్సులు రావడంతో వాటిని రోడ్డు పక్కగా ఆపి మృత్యుంజయరావు బృందం మొత్తం కాగితాలు తనిఖీ చేసి తర్వాత బస్సులను స్కూలుకి పంపించారు.

## ద్రాక్షారామంలో ధర్మపదం

కాకినాడ నవంబర్ 10, (న్యూస్ పల్స్)ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి సన్నిధిలో ధర్మ పదం కు శ్రీకారంచుట్టారు. . దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో మొదటిసారిగా భక్తుల కోసం సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. తూర్పు గోదావరి జిల్లా ద్రాక్షారామం శ్రీ మాణిక్యాంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి సన్నిధిలో ధర్మ పదం కార్యక్రమానికి దేవాదాయ శాఖ శ్రీకారం చుట్టగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జి వాణిమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేవాలయానికి వచ్చిన ప్రిన్సిపల్ సెక్రెటరీ కి ఆలయ అధికారులు, వేద పండితులు ఘన స్వాగతం పలికారు. స్వామివారిని అమ్మవారిని దర్శించుకున్న అనంతరం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వాణీమోహన్ మీడియాతో మాట్లాడుతూ హిందూ సంప్రదాయాన్ని భక్తులకు మరింత చేరువయ్యేందుకు సంస్కృతి, కలలు వాటి ప్రాధాన్యత వివరించడంతో పాటు ఆరోగ్యపరమైన సమస్యలు కు ధర్మ పదం ఒక వేదికగా ఈ కార్యక్రమం రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ ఎం బి సురేష్ బాబు, ఉప కమిషనర్ విజయరాజు, ధర్మపథం రూపకర్త మణికేశ్వ రావు, దేవస్థానం సహాయ కమిషనర్ కె ఎన్ వి డి వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూతో చిన్నారి మృతి

పుట్టపర్తి నవంబర్ 10, (న్యూస్ పల్స్)అనంతపురం జిల్లా పుట్టపర్తిలో డెంగ్యూ జ్వరంతో 8 నెలల చిన్నారి మృతి చెందాడు.స్థానిక వివేకానంద రోడ్డు లో నివాసముంటున్న బెస్త నీరజ, పవన్ కళ్యాణ్ దంపతులకు నాని 8 నెలల కుమారుడు వున్నాడు. ఏకైక సంతానం కావడంతో కుటుంబ సభ్యులు ఎంతో సంబరపడిపోయారు. బంధుమిత్రుల అందరినీ పిలిచి వారసుడు పుట్టాడని సంబరాలు చేసుకున్నారు. ఏడాది కూడా గడవకముందే వారి సంతోషం కన్నీటి సంద్రం గా మారిపోయింది. గత గురువారం చిన్నారికి జ్వరం రావడంతో సత్య సాయి జనరల్ హాస్పిటల్ కి తీసుకెళ్లారు. జ్వరం తీవ్రం కావడంతో శనివారం రాత్రి మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. వైద్యుల సూచన మేరకు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి నుంచి బెంగళూరుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న బాలుడు పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. వైద్యం కోసం దాదాపు ఐదు లక్షల రూపాయలు ఖర్చు చేసి నా బిడ్డను బతికించుకోవాలి చేయమని ఆ తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. పుట్టపర్తి వీధుల్లో పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం వల్లే డెంగ్యూ వంటి జ్వరాలు ప్రబలుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

## జేసీ కాన్వాయిలో ప్రమాదం

**నలుగురికి తీవ్రగాయాలు**



అనంతపురం గుత్తి హైవే నుంచి అనంతపురం పోయే దారిలో కాసేపల్లె టోల్గేట్ ప్లాజా ముందు బృందావన్ హోటల్ దగ్గర జెసి ప్రభాకర్ రెడ్డి కాన్వాయ్ లోని వెహికల్ అదుపుతప్పి రోడ్డు పక్కన సిమెంట్ దిమ్మకు ది కొట్టడంతో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈగూడురు ఆదికి తీవ్రగాయాలయ్ఆయయి. నారా లోకేష్ అనంతపూర్ పర్యటనకు వస్తున్నందున తాడిపత్రి మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి నారా లోకేష్ కార్యక్రమానికి బయలుదేరుతున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది.గాయపడినవారిని సవేరా ఆసుపత్రికి తరలించారు.

## మంత్రి అవంతి ఇంటిముందు అందోళన

విశాఖపట్నం నవంబర్ 10, (న్యూస్ పల్స్)విశాఖలో మంత్రి అవంతి శ్రీనివాస్ కాన్వాయ్ వాహనం ఢీకొనడంతో సూర్యనారాయణ అనే వ్యక్తి మృతి చెందాడంటూ కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. మంత్రి నివాసం ముందు నిరసనకు దిగారు. మంగళవారం సీఎం కాన్వాయ్లో ఎయిర్పోర్టు నుంచి వస్తుండగా మంత్రి వాహనం ఢీకొనడం తోనే సూర్యనారాయణ మృతి చెందాడని కుటుంబసభ్యులు ఆరోపించారు. సీసీ ఫుటేజీలో మంత్రి వాహనమే ఢీ కొట్టినట్లు చూసామని బంధువులు వెల్లడించారు. తమ కుటుంబానికి ప్రభుత్వం తరపున న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. మృతుడు సూర్యనారాయణ స్వస్థలం విజయ నగరంజిల్లా గజపతినగరం. మృతుడి కుటుంబ సభ్యుల ఆందోళనతో మంత్రి ఇంటి ముందు భారీగా పోలీసులు మోహరించారు. సూర్యనారాయణకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తన ఇంటి ముందు ఆందో ళనకు దిగడంపై మంత్రి అవంతి స్పందించారు. మృతుడి సూర్యనారాయణ కుటుంబ సభ్యులను ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.ప్రమాదం ఎలా జరిగిందో పోలీసులను అడిగితే చెబు తారన్నారు. అయితే సూర్యనారా యణను ఢీ కొట్టిన వాహనంలో తాను లేనని మంత్రి అవంతి స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గిందని వైసీపీ తప్పుడు ప్రచారం సిగ్గుచేటు

## ఎమ్మెల్సీ అశోక్ బాబు

అమరావతి నవంబర్ 10, (న్యూస్ పల్స్) రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గిందంటూ వైసీపీ నేతలు, వైసీపీ మీడియా నిస్సిగ్గుగా అబద్దాలు ప్రచారం చేస్తున్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ అబ్బదపు ప్రచారాలు చేస్తూ రాష్ట్ర ప్రతిష్టతను దిగజార్చుతున్నారని ఎమ్మెల్యసీ అశోక్ బాబు అన్నారు. నిరుద్యోగం ఏవిధంగా తగ్గిందో వైసీపీ చెప్పాలి. వాలంటీర్ పోస్టులతో రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గిందా లేక వైసీపీ నేతలకు ఇచ్చిన నామినేటెడ్ పోస్టులతో నిరుద్యోగం తగ్గిందా నిరుద్యోగం తగ్గితే ఒక్క ఏడాదిలోనే 385 మంది నిరుద్యోగులు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారో చెప్పాలి? సెంటర్ పర్ మానిటర్ ఇండియన్ ఎకానమీ నివేదిక? ప్రకారం చంద్రబాబు ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగే 2019 ఏప్రిల్ నాటికి రాష్ట్రంలో 4.0 మాత్రమే నిరుద్యోగం ఉంటే..? వైసీపీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలో జగన్ చేతకానితనంతో ? 2020 ఏప్రిల్ నాటికి 20.5 శాతానికి పెరగటం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలున్నాయని అధికారంలోకి వచ్చిన వెంటనే భర్తీ చేస్తామని ?ప్రతిపక్షంలో ఉన్నపుడు అన్న జగన్ అధికారంలోకి వచ్చి 3 ఏళ్లు కావొస్తున్నా ఇంతవరకు ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు. రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకురాకపోగా కమీషన్ల కోసం ?పెట్టుబడిదారుల్ని బెదిరించి ఉన్న పరిశ్రమల్ని పొరుగు రాష్ట్రాలకు తరిమేశారు. ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకుండా, రాష్ట్రానికి కొత్తగా ఒక్క పరిశ్రమ తీసుకురాకుండా నిరుద్యోగం ఎలా తగ్గుతుంది? వైసీపీ నేతలు అబద్దాలు, అసత్యాలతో ఎన్నాళ్లు ప్రజల్ని మభ్యపెడతారని నిలదీసారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం....

## ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి...

తిరుపతి నవంబర్ 10, (న్యూస్ పల్స్)యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు.



వయోపరిమితి లేకుండా ప్రతి ఒక్కరూ, నిరంతరం సాధన చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. యోగ విద్యతో శారీరక దారుద్యం మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు నిరంతరం సాధన చేయకపోతే ఆరోగ్యం గతి తప్పుతుందన్నారు. స్థానిక ఎస్ వీ క్యాంపస్ స్కూల్ ఆవరణలో బుధవారం సాయంత్రం జరిగిన యోగాసన ఫెస్ట్ ముగింపు సమావేశంలో పాల్గొని, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ నేపథ్యంలోనే భూమన మాట్లాడుతూ యోగా ఓ ఆరోగ్య క్రీడగా పేర్కొన్నారు. యోగ విద్యకు సనాతన భారతీయ మూలాలు ఉన్నాయని తెలిపారు. రుషుల ద్వారా మన భారతదేశంలోనే ఆవిష్కృతమైందని పునరుద్ఘాటించారు. ఇతర దేశాలకు గతంలో దీని గురించి తెలియదని, అయితే ప్రస్తుతం భారతదేశం ప్రసాదించిన భిక్షతో ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో యోగాపై ఆసక్తి పెరిగిందన్నారు. యోగ విద్య ను కేంద్రం పెంపొందిస్తోందన్నారు. గుంటూరు జిల్లా బాపట్లలో ఈ నెల 13, 14 తేదీల్లో జరిగనున్న రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో పాల్గొన విద్యార్థులకు శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రంలో జిల్లా యోగా ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుకుప్పిరెడ్డి, కార్యదర్శి రవి శంకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర రాజు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్-3గనిలో మరణించిన కార్మికుల ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలి

## ఎస్ఐజికెఎస్ సబ్బని కృష్ణ డిమాండ్..

బెల్లంపల్లి నవంబర్ 10 శ్రీరాంపూర్ 3గని మొదటి షిఫ్టులో 21డిస్టిక్ 24లెవెల్ సౌత్ లో విధులు నిర్వహిస్తున్నకార్మికులు సత్యనారాయణ సింహ రాజు,బేర లచ్చయ్య,చంద్రశేఖర్,కృష్ణారెడ్డిలపై పైకప్పు బండకూలి అక్కడికక్కడే మృతిచెందారు,వారి కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఎస్ఐజికెఎస్ సబ్బని కృష్ణ డిమాండ్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గనిలోఅధికారులు ఉత్పత్తి మీద చూపిస్తున్న శ్రద్ధ రక్షణపై చూపించకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని,గతంలో కూడ ఎన్నో ప్రమాదాలు జరిగిన అధికారులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే ప్రమాదాలు నివారించడంలో విఫలమయ్యారని,ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రకృతికి విరుద్ధంగా చీకటి గుహల్లాంటి బొగ్గుగనుల్లోకి వెల్లి అధిక ఉత్పత్తిని సాధించి,లాభాల బాటలో నడిపిస్తున్న కార్మికులను ఒక ఉత్పత్తి సాధకాలుగా చూస్తున్నారని,కార్మికుల ప్రాణాలు గాల్లోకలుస్తున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని,మృతి చెందిన కార్మికుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని, సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని,ఒక్కోక్క కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సబ్బని ఆకాష్,లక్షెట్టి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చర్మ సౌందర్యం రెట్టింపు చేసే విటమిన్ ఇ సురక్షితమేనా? దీంతో ఎలా ఫేస్ ప్యాక్ వేసుకోవాలో తెలుసా?



చర్మ ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లతో కలిపి ఉంటే చర్మ ఆరోగ్యం బాగుంటుంది. వివిధ సౌందర్య ఉత్పత్తులు, దుమ్ము, నాణ్యత లేని సంరక్షణ, జన్యుపరమైన సమస్యలు, ఔషధాల దుష్ప్రభావాలు, సూర్యరశ్మి మరియు మొదలైన వాటి వల్ల చర్మం త్వరగా ఆరోగ్యాన్ని కోల్పోతుంది. అందువల్ల చర్మ సంరక్షణ కోసం విటమిన్ ఇ నూనెను జాగ్రత్తగా వాడటం సర్వసాధారణం. ఈ రోజుల్లో చాలా మందికి చర్మంలో ముడతలు వస్తాయి మరియు చాలా వృద్ధాప్యం అవుతాయి. చర్మంలో తగినంత విటమిన్ ఇ లేకపోవడం దీనికి కారణం. ఎందుకంటే చర్మాన్ని ప్రకాశవంతంగా, అందంగా ఉంచడంలో విటమిన్ ఇ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అలాగే, చర్మంలో విటమిన్ ఇ తగినంతగా ఉంటే, ముడతలు, చారలు మరియు వృద్ధాప్యాన్ని నివారించవచ్చు. విటమిన్ ఇ మాత్రమే ఈ రోజుల్లో చర్మ సంరక్షణకు ఆదర్శంగా మారుతోంది. ఇది ఆన్‌లైన్ మార్కెట్ మరియు మందుల దుకాణాల్లో సులభంగా లభిస్తుంది. చాలా మంది ఈ నూనెను ముఖం మీద నేరుగా పూస్తారు. మరికొందరు నోటి ద్వారా తీసుకుంటారు. ఇంకొందరు ఇతర పదార్థాలతో కలిపి ప్యాక్ వేసుకుంటారు చర్మ సంరక్షణ కోసం ఈ చర్యలు ఎంత సురక్షితం? చెప్పుకోదగిన విషయం. విటమిన్ ఇ చర్మాన్ని ఎలా భర్తీ చేస్తుంది? విధానం ఏమిటి? ఇది ఎంత జాగ్రత్త తీసుకుంటుందో తెలుసుకోవడం ముఖ్యం. మీరు ఈ అంశాలపై మరింత సమాచారాన్ని పరిశీలిద్దాం.. విటమిన్ ఇ వల్ల ఉపయోగాలు1. యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుందిచర్మ ఉత్పత్తులలో బోలెడంత టోకోఫెరోల్ అనే పదార్థం ఉంటుంది. అదేవిధంగా విటమిన్ ఇలో మాత్రమే ఆల్ఫా టోకోఫెరోల్ ఉంటుంది. ఇది ఫ్రీ రాడికల్స్ నుండి చర్మాన్ని రక్షిస్తుంది. విటమిన్ సి మరియు విటమిన్ ఇ చాలా బ్యూటీ ప్రొడక్ట్స్ లో పుష్కలంగా ఉన్నాయి. చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇవి బాధ్యత వహిస్తాయి.

2. మొటిమల నియంత్రణ చేయడంవిటమిన్ ఇ మొటిమలను నియంత్రిస్తుంది. చర్మ నష్టం మరియు సమస్యలను సులభంగా తగ్గిస్తుంది. విటమిన్ ఇ మొటిమలను తగ్గించడానికి సహాయపడుతుంది. చర్మంపై మొటిమల మచ్చలను తొలగించి ఆరోగ్యంగా మార్చుతుందని కూడా నివేదించబడింది.

3. సూర్యుని జం కిరణాల నుండి చర్మాన్ని రక్షిస్తుందివిటమిన్ ఇ కంటెంట్ జం కిరణాల నుండి చర్మాన్ని రక్షించదు, కానీ జం కిరణాల ద్వారా చర్మానికి నష్టం జరగకుండా సహాయపడుతుంది. అందం పెంచే ఉత్పత్తులతో విటమిన్ సి ఉత్తమ కలయికను పొందడం. చర్మానికి అవసరమైన సంరక్షణను అందించడంతో పాటు, చర్మంను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది చర్మానికి హాని కలిగించకుండా చేస్తుంది. 4. చర్మాన్ని తేమగా మార్చడంటోకోఫెరోల్ మరియు టోకోట్రియానాల్ విటమిన్ ఇ ఒంటరిగా లేదా నూనెలో అధికంగా ఉంటాయి. ఇవి చర్మంలో తేమను కాపాడుకోవడానికి సహాయపడతాయి. చర్మం మంచి గ్లో మరియు సున్నితత్వాన్ని పొందుతుంది. విటమిన్ ఇ మాత్రమే నూనెలు అందివ్వడం వల్ల యాంటీఆక్సిడెంట్ రక్షణ లభిస్తుంది. ఇది చర్మ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. 5. శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుందివిటమిన్ ఇ టాబ్లెట్లు చర్మపు మంట సమస్యలను నియంత్రిస్తాయని అనేక అధ్యయనాలు నిర్ధారించాయి. విటమిన్ ఇ చర్మంపై చనిపోయిన చర్మ కణాలను తొలగిస్తుంది మరియు చర్మంలో కొత్త కణాల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. చర్మం బాహ్య వాతావరణం నుండి దెబ్బతినకుండా కాపాడటం దీనికి కారణం. అలాగే ముఖ కాంతిని పెంచుతుంది. విటమిన్ ఇ పిల్ లేదా ఆయిల్ వాడటం వల్ల చర్మానికి చాలా సానుకూల ప్రయోజనాలు ఉంటాయి. అదేవిధంగా, విటమిన్ ఇ వాడకం వల్ల కొన్ని తీవ్రమైన సమస్యలు వస్తాయని కూడా చెప్పవచ్చు. విటమిన్ ఇ పిల్ లేదా నూనెవిటమిన్ ఇ నూనెలో సులభంగా కరిగే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. చర్మాన్ని తేమ నుండి రక్షిస్తుంది. శీతాకాలం వంటి పొడి వాతావరణంలో ఇది అద్భుతమైన పోషణ. విటమిన్ ఇ పొడి చర్మం మరియు సంబంధిత సమస్యలకు ప్రత్యేకమైన సంరక్షణ. జిడ్డుగల లేదా జిడ్డైన చర్మం ఉన్నవారు మరియు మొటిమలు ఉన్నవారు విటమిన్ ఇ పిల్ లేదా నూనె వాడకూడదు. వారి చర్మ సమస్యను రెట్టింపు చేసే అవకాశం ఉంది. ఈ నూనె యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలతో కణాల పునరుత్పత్తిని పెంచుతుంది. సన్‌స్క్రీన్, యాంటీ ఏజింగ్ సీరమ్స్ మరియు మాయిశ్చరైజర్‌లతో సహా ఇతర అందం ఉత్పత్తులు విటమిన్ ఇ కలిగి ఉంటాయి. కాబట్టి విటమిన్ ఇ నూనెను నేరుగా ముఖం మీద పూయాలనుకునే వారు ఈ ఉత్పత్తులను ఉపయోగించడం ద్వారా పరిష్కారం పొందవచ్చు

.1. చర్మం మెరుపు కోసంవిటమిన్ ఇ నూనె + పెరుగు + నిమ్మరసం + తేనెఈ మిశ్రమం చర్మంలో ముడతలు పడకుండా ఉండటానికి సహాయపడుతుంది. ఇది చర్మంలోని మలినాలను కూడా తొలగిస్తుంది మరియు శుభ్రమైన చర్మాన్ని ఇస్తుంది. చర్మం మంచి స్థితిస్థాపకతను పొందుతుంది. మోజారెల్లాలోని లాక్టిక్ ఆమ్లం చర్మంపై నల్లటి మచ్చలను తొలగిస్తుంది మరియు చర్మాన్ని పోషిస్తుంది. నిమ్మరసం సహజంగా చర్మం మంచి ఆరోగ్యంతో మెరుస్తూ ఉండటానికి సహాయపడుతుంది. విధానం:- 2-3 విటమిన్ ఇ మాత్రలలోని నూనెను మాత్రమే కరిగించండి.- అప్పుడు దీనికి కొద్దిగా తేనె, పెరుగు మరియు కొన్ని చుక్కల నిమ్మరసం కలపండి.- మిశ్రమాన్ని ముఖం మీద రాసి ముఖం మొత్తానికి అప్లై చేయండ.- పూర్తిగా ఆరిపోయిన తర్వాత శుభ్రమైన నీటితో శుభ్రం చేసుకోండి.- మంచి ఫలితాలను పొందడానికి వారానికి రెండుసార్లు ఉపయోగించండి.- సున్నితమెన చర్మం ఉన్నవారికి నిమ్మరసం చికాకు కలిగిస్తుంది. కాబట్టి వారు ఈ క్రమాన్ని పాటించకపోవడమే మంచిది.

2. మొటిమల నివారణకు విటమిన్ ఇ పిల్విటమిన్ ఇలో యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి.

# జక్కన్న ని ఫాలో అవుతున్న బన్నీ - ప్రభాస్..?



రాబోయే రెండు నెలల్లో టాలీవుడ్ నుంచి 'ఆర్.ఆర్.ఆర్' 'రాధే శ్యామ్' 'పుష్ప' వంటి మూడు పాన్ ఇండియా చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. 'పుష్ప' పార్ట్-1 డిసెంబర్ 17న రిలీజ్ అవుతుంటే.. ఖీఖీఖీ జనవరి 7వ తేదీన - 'రాధే శ్యామ్' సినిమా జనవరి 14న విడుదల కానుంది. అయితే మూవీ ప్రమోషన్స్ విషయంలో ప్రభాస్ - అల్లు అర్జున్ ఇద్దరూ జక్కన్న స్ట్రాటజీని ఫాలో అవుతున్నట్లు కనిపిస్తోంది. డిఫరెంట్ ప్రమోషనల్ స్ట్రాటజీతో సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేయడంలో మాస్టర్ స్టోరీ టెల్లర్ రాజమౌళి ని మించిన వారు లేరనే చెప్పాలి. ఇప్పుడు ఖీఖీఖీ చిత్రాన్ని జనాల్లోకి తీసుకెళ్లడానికి దర్శకధీరుడు వరుస అప్డేట్స్ ఇస్తూ రెండు నెలల ముందే ప్రచార కార్యక్రమాలు మొదలు పెట్టేసారు. ఈ క్రమంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ ను దుబాయ్ లో గ్రాండ్ గా ప్లాన్ చేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా విడుదలయ్యే సినిమా కావడంతో ఫారిన్ లో మూవీ ఈవెంట్ చేయడం వల్ల ఖీఖీఖీ కు గ్లోబల్ అప్పీల్ వస్తుంది. ఇప్పుడు 'రాధే శ్యామ్' టీమ్ కూడా అదే స్ట్రాటజీని ఫాలో అవుతోందని టాక్ వినిపిస్తోంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సినిమా ఈవెంట్ ను ఎడిన్ బర్గ్ లేదా స్కాట్లాండ్ వంటి విదేశీ లొకేషన్స్ లో ప్లాన్ చేస్తున్నారనే ఊహాగానాలు వస్తున్నాయి. 'రాధే శ్యామ్' చిత్రాన్ని ఇటలీ బ్యాక్ డ్రాప్ లో పీరియాడికల్ లవ్ స్టోరీగా తీర్చిదిద్దుతున్నారు. ప్రభాస్ సినిమా షూటింగ్ కు సంబంధించిన వార్తలను విదేశీ మీడియా కూడా విస్తృతంగా కవర్ చేసింది. అందులోనూ ఈ చిత్రాన్ని భారతీయ భాషలతో పాటుగా పలు విదేశీ లాంగ్వేజెస్ లలో రిలీజ్ కానుంది. 'బాహుబలి' సినిమాతో ప్రభాస్ కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రేజ్ దృష్ట్యా.. 'రాధే శ్యామ్' ఈవెంట్ కోసం ఫారిన్ ని ఎంచుకోవటం సినిమాపై మరింత హైప్ రావడానికి సహాయపడుతుంది.'రాధే శ్యామ్' సినిమా ప్రమోషన్స్ ను నవంబర్ 10 నుండి ప్రారంభించాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. డిసెంబర్ 22న చిత్ర ట్రైలర్ ఈవెంట్ ను నిర్వహిస్తారని టాక్ నడుస్తోంది. ఇకపోతే అల్లు అర్జున్ - సుకుమార్ కాంబినేషన్ లో రూపొందుతున్న 'పుష్ప' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ని కూడా విదేశాల్లోనే చేయాలని ప్లాన్ చేస్తున్నారట. హిందీలో థియేట్రికల్ రిలీజ్ ఉంటుందా లేదా అనే విషయం మీద స్పష్టత వచ్చిన తర్వాత ప్రీ రిలీజ్ వివరాలు వెల్లడించే అవకాశం ఉందని టాక్. ఏమి జరుగుతుందో చూడాలి.

# తమన్నా ఫలితమే అనసూయకు కూడా!

మిల్కీ బ్యూటీ తమన్నా ఫస్ట్ టైమ్ హోస్ట్ గా చేసిన మాస్టర్ చెఫ్ కార్యక్రమం మంచి అంచనాల నడుమ మొదలు అయ్యింది. జెమిని టీవీలో టెలికాస్ట్ అయిన మాస్టర్ చెఫ్ ను జనాలు పెద్దగా పట్టించుకోలేదు. తమన్నా హోస్ట్ అవ్వడం వల్ల ఒకటి రెండు వారాలు చూసినా ఆ తర్వాత నుండి లైట్ తీసుకున్నారు. దాంతో మాస్టర్ చెఫ్ నిర్వాహకులకు మరియు జెమిని టీవీకి భారీ నష్టం తప్పలేదు. మాస్టర్ చెఫ్ కు ఎంతగా పబ్లిసిటీ చేసినా కూడా ప్రయోజనం లేకుండా పోయింది. షోను ఎంత వివాదంగా మల్చాలని ప్రయత్నించినా కూడా జనాలు పట్టించుకోలేదు.



దాంతో చేసేది లేక తమన్నాను తప్పించి అనసూయను హోస్ట్ గా తీసుకు వచ్చారు. షో మద్యలో తమన్నాను తొలగించడం ఖచ్చితంగా ఆమెను అవమానించడం అంటూ అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే సమయంలో తమన్నా ఈ విషయమై లీగల్ గా ఎదుర్కొనేందుకు సిద్దం అయ్యింది. తమన్నాతో ఏదో విధంగా రాజీ కుదుర్చుకునేందుకు జెమిని టీవీ అండ్ టీమ్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ విషయం పక్కన పెడితే తమన్నాను తొలగించి అనసూయను తీసుకు వచ్చిన తర్వాత ఖచ్చితంగా మంచి రేటింగ్ వస్తుందని అంతా ఆశించారు. కాని అదేమీ జరగడం లేదు. తమన్నా ఉనప్పుడు ఎలా రేంటింగ్ ఉందో ఇప్పుడు అనసూయ హోస్ట్ గా కూడా అదే ఫలితం.. అదే రేటింగ్ వస్తోంది. జబర్దస్త్ అందాల ముద్దుగుమ్మ అనసూయ ఎన్నో అంచనాల నడుమ మాస్టర్ చెఫ్ లో అడుగు పెట్టింది. ఆమె సందడిగా వంటల కార్యక్రమంను నిర్వహిస్తుంది. అయినా కూడా జనాలు పట్టించుకోవడం లేదు. దీంతో తెలిసింది ఏంటీ అంటే.. హోస్ట్ ల సమస్య కాదు ప్రేక్షకులకు అసలు ఈ కాన్సెప్ట్ పెద్దగా ఎక్కలేదు. అనసూయ ఒక వైపు బుల్లి తెరపై వరుసగా షో లతో బిజీగా ఉన్నా కూడా వెండి తెరపై కూడా ఈ అమ్మడి దూకుడు కొనసాగుతోంది. రంగమ్మత్త వంటి మంచి పాత్ర తర్వాత వరుసగా ఈమెకు ఆఫర్లు వస్తున్నాయి. మరో రంగమ్మత్త స్థాయి పాత్రను పుష్ప సినిమాలో అనసూయకు సుకుమార్ ఇచ్చాడట. సుకుమార్ మరియు అల్లు అర్జున్ ల పుష్ప సినిమా లో అనసూయ పాత్ర చాలా ప్రత్యేకంగా ఆకట్టుకునే విధంగా ఉంటుంది అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. అంతే కాకుండా అనసూయ ప్రధాన పాత్రలో రెండు లేడీ ఓరియంటెడ్ సినిమాలు కూడా పట్టాలెక్కేందుకు సిద్దంగా ఉన్నాయి. ఐటెం సాంగ్స్ నుండి మొదలుకుని హీరోయిన్ గా.. బుల్లి తెరపై హోస్ట్ గా గెస్ట్ గా ఇలా ఎన్నో రకాలుగా అనసూయ ఆకట్టుకుంటూనే ఉంది.

# ఫ్లాప్ లు పడ్డా అతడిపై నమ్మకం తగ్గలేదు

సూపర్ స్టార్ రజినీకాంత్ తో వరుసగా కాలా మరియు కబాలి సినిమా లను తెరకెక్కించిన దర్శకుడు రంజిత్ పా. ఇతడు కెరీర్ ఆరంభంలో మంచి సినిమాలను తెరకెక్కించి అవార్డులను సైతం దక్కించుకున్నాడు. అయితే సూపర్ స్టార్ తో సినిమా అనగానే హడావుడి అదనపు హంగులు అవ్వడంతో ప్రేక్షకులు తిరస్కరించారు. రజినీకాంత్ తో రెండు సినిమాలు బ్యాక్ టు బ్యాక్ చేసే అవకాశం అతడికి వచ్చింది అంటే అతడి ప్రతిభ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అతడి ప్రతిభ పై నమ్మకంతోనే అంతటి స్టార్ వరుస ఆఫర్లు ఇచ్చాడు. రెండు సినిమాలు ఫ్లాప్ అయినా కూడా అతడిపై తమిళ ఇండస్ట్రీ



వర్గాల్లో స్టార్స్ లో నమ్మకం మాత్రం తగ్గినట్లుగా కనిపించడం లేదు. వెంటనే రంజిత్ పా మరో సినిమాకు సిద్దం అయ్యాడు. యూనివర్శిల్ స్టార్ హీరోగా రంజిత్ పా ఒక సినిమాను చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రస్తుతం విక్రమ్ సినిమాను లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో చేస్తున్న కమల్ హాసన్ ఆ తర్వాత రంజిత్ పా దర్శకత్వంలో ఒక సినిమాను చేసేందుకు కమిట్ అయ్యాడు. విభిన్న చిత్రాల దర్శకుడిగా పేరు దక్కించుకుని అవార్డులు.. విమర్శకుల ప్రశంసలు సైతం దక్కించుకున్న దర్శకుడు రంజిత్ పా ఒక మంచి కాన్సెప్ట్ బేస్డ్ కథను కమల్ హాసన్ కు వినిపించాడట. ఆ కథ బాగా నచ్చడంతో వెంటనే నటించేందుకు కమిట్ అయ్యాడట. ఈ సినిమాను తన సొంత బ్యానర్ లోనే కమల్ నిర్మించాలని కూడా భావిస్తున్నట్లుగా తమిళ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అతి త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వస్తుందని తమిళ సినీ వర్గాల వారు అంటున్నారు. కమల్ హాసన్ విక్రమ్ సినిమా కు లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇటీవలే వచ్చిన ఆ సినిమా గ్లిమ్స్ వీడియో సినిమాపై అంచనాలను పెంచేసింది. సౌత్ లోనే స్టార్ నటులు అయిన ఫాహద్ ఫాజిల్ మరియు విజయ్ సేతుపతిలు విక్రమ్ లో నటించడం వల్ల అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమాను దర్శకుడు రూపొందిస్తున్నాడు. వచ్చే ఏడాదిలో విడుదల కాబోతున్న విక్రమ్ తర్వాత అవార్డు విన్నింగ్ డైరెక్టర్ పా రంజిత్ దర్శకత్వంలో కమల్ సినిమా ఉంటుంది. బ్యాక్ టు బ్యాక్ లోకేష్ కనగరాజ్ మరియు పా రంజిత్ వంటి ట్యాలెంటెడ్ డైరెక్టర్స్ తో సినిమాలు చేస్తున్న కమల్ హాసన్ తన అభిమానులకు మంచి సినిమాలను ఇవ్వబోతున్నట్లుగా అరవ మీడియా కథనాలు రాస్తోంది. కమల్ వీరిపై పెట్టుకున్న నమ్మకంను ఎంత వరకు నిలుపుకుంటారు అనేది చూడాలి.

# కివీస్ ఆటగాళ్లను ఊరిస్తున్న రికార్డులు




టి20 ప్రపంచకప్ 2021లో భాగంగా ఇంగ్లండ్, న్యూజిలాండ్ మధ్య తొలి సెమిఫైనల్ జరగనుంది. కాగా 2019 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఇంగ్లండ్ చేతిలో న్యూజిలాండ్ సూపర్ ఓవర్‌లో ఓడిన సంగతి తెలిసిందే. ఫైనల్, సూపర్ ఓవర్ టై కావడంతో ఇన్నింగ్స్‌లో ఎక్కువ బౌండరీలు కొట్టిన ఇంగ్లండ్ అనూహ్యంగా విశ్వవిజేతగా అవతరించింది. దీంతో న్యూజిలాండ్‌కు నిరాశే ఎదురైంది. తాజాగా టి20 ప్రపంచకప్‌లో ఇరుజట్లు సెమీస్‌లో ఎదురుపడగా.. ఇంగ్లండ్ ఫేవరెట్‌గా కనిపిస్తుంది. అయితే కివీస్ ప్రతీకారం తీర్చుకోవాలనే పట్టుదలతో ఉంది. దీంతో మ్యాచ్ రసవత్తరంగా మారింది. ఇక ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఆటగాళ్లను పలు రికార్డులు ఊరిస్తున్నాయి. అవేంటో ఒకసారి పరిశీలిద్దాం. కివీస్ ఫాస్ట్ బౌలర్ టిమ్ సౌథీ.. శ్రీలంక దిగ్గజ బౌలర్ లసిత్ మలింగ రికార్డును బ్రేక్ చేసే అవకాశం లభించింది. ఇప్పటివరకు మలింగ 84 టి20ల్లో 107 వికెట్లు తీశాడు. టి20ల్లో అత్యధిక వికెట్లు తీసిన జాబితాలో మలింగ రెండో స్థానంలో ఉన్నాడు. తాజాగా సౌథీ 88 మ్యాచ్‌ల్లో 106 వికెట్లతో మూడోస్థానంలో ఉన్నాడు. ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో సౌథీ ఒక్క వికెట్ తీస్తే మలింగతో సమానంగా.. రెండు వికెట్లు తీస్తే మలింగను దాటి రెండో స్థానంలో నిలవనున్నాడు. ఇక మొదటి స్థానంలో బంగ్లాదేశ్ స్టార్ ఆల్‌రౌండర్ షకీబ్

అల్ హసన్(94 మ్యాచ్‌ల్లో?117 వికెట్లు) ఉన్నాడు. న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ టి20ల్లో 2వేల పరుగుల మైలురాయిని అందుకునేందుకు 69 పరుగులు కావాల్సి ఉంది. కాగా ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో కేన్ మామ 69 పరుగులు చేస్తే ఈ మార్క్‌ను అందుకున్న మూడో కివీస్ బ్యాటర్‌గా నిలవనున్నాడు. ఇంతకముందు కివీస్ తరపున మార్టిన్ గప్టిల్, బ్రెండన్ మెక్‌కల్లమ్ ఉన్నారు. కివీస్ ఓపెనర్ మార్టిన్ గప్టిల్ 112 పరుగులు చేస్తే టి20ల్లో అత్యధిక పరుగులు సాధించిన తొలి బ్యాటర్‌గా నిలవనున్నాడు. ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో సెంచరీ చేయడం కాస్త కష్టసాధ్యమైనప్పటికీ గప్టిల్ వేగంగా ఆడితే మాత్రం రికార్డు అందుకోవడం పెద్ద కష్టమేమి కాదు. ప్రస్తుతం గప్టిల్ 107 మ్యాచ్‌ల్లో 3115 పరుగులు చేశాడు. ఇక తొలి స్థానంలో ఉన్న విరాట్ కోహ్లి 95 మ్యాచ్‌ల్లో 3227 పరుగులు చేశాడు. మూడో స్థానంలో ఉన్న రోహిత్ శర్మ 116 మ్యాచ్‌ల్లో? 3038 పరుగులతో ఉన్నాడు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**